DATE: 15-01-2022
prajamantalu, Jagitial

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక
ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు
prajamantalu.com

సంపుటి(Volume) : 2
సంచిక(Issue) : 267
పేజీలు - 10
వెల: రూ 5/-

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon, Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad... Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), ...

శనివారం
15 జనవరి, 2022



నేడు సంక్రాంతి సందర్భంగా పత్రికా కార్యాలయానికి సెలవు. కావున రేపు(ఆదివారం) సంచిక వెలువడదు. పునర్దర్శనం సోమవారం.

పాఠకులకు, ప్రకటనకర్తలకు , శ్రేయోభిలాషులకు
సంక్రాంతి శుభాకాంక్షలు

## ఎయిర్‌బ్యాగ్స్ తప్పకుండా ఉండాల్సిందే

ఎం1 కేటగిరి, ప్యాసింజర్ వాహనాలపై కేంద్రం కీలక నిర్ణయం



**న్యూఢిల్లీ,జనవరి14:** ప్రస్తుతం రోడ్డు ప్రమాదాలు ఎక్కువైపోతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకుంది. వాహనాలు నడిపే వారి కోసం తీపి కబురు అందించింది. ఫోర్ వీలర్, ప్యాసింజర్ వాహనాల్లో ప్రయాణించే వారి కోసం ఈ శుభవార్త అందించింది. ఎం1 కేటగిరి, ప్యాసింజర్ వాహనాల్లో ఆరు ఎయిర్ బ్యాగ్స్ తప్పకుండా ఉండాల్సిందేనని కేంద్రం తెలిపింది. దీనికి సంబంధించి ముసాయిదాకు మోడీ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. అయితే కేంద్ర సర్కార్ ఇప్పటికే డ్రైవర్‌కు, కో-ప్యాసింజర్‌కు ఎయిర్ బ్యాగ్స్

- మిగతా 2లో

ప్రత్యామ్నాయ రాజకీయ వేదిక కోసం

# జనం చూపు

విపక్ష పార్టీగా విఫలం అవుతున్న కాంగ్రెస్ పార్టీ

బలమైన ప్రతిపక్షం కోసం ప్రజల్లోనూ ఆసక్తి



**పదేళ్లపాటు యూపిఎను అధికారంలో కొనసాదించిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ప్రత్యమ్నాయ రాజకీయాన్ని నడిపించలేని స్థితికి చేరింది. కాంగ్రెస్‌లో నాయకత్వ లోపం బాగా కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. దేశంలో కాంగ్రెస్ బలంగా లేదని తేలిపోయింది. గతంలో లాగా ఓటు బ్యాంక్ కూడా స్థిరంగగా ఉండడం లేదు. దీనికితోడు వారసత్వ రాజకీయాలను కూడా ప్రజలు ఆదరించడం లేదు. ఇది అన్ని పార్టీల విషయంలోనూ చూస్తున్నాం. అందుకే కమ్యూనిస్టులు ప్రజల ఆగ్రహజ్వాలలో కొట్టుకు పోయారు. కేరళలో మినుకుమినుకు మంటున్నారు. అయినా వారు కూడా ప్రత్యామ్నాయ వేదికను సృష్టించే స్థితిలో లేరు. దేశ రాజకీయాలను ప్రభావితం చేసే దిశలో వారి పోరాటాలు లేవు. ఇటీవల వీరంతా తెలంగాణ సిఎం కెసిఆర్‌తో చర్చించారు.**

**న్యూఢిల్లీ,జనవరి14:** హైదరాబాద్‌లో జరిగిన పార్టీ సమావేశాల్లో కూడా పెద్దగా ప్రభావితం చేసే నిర్ణయాలు తీసుకోలేదు. కాంగ్రెస్‌నేత రాహుల్ అయితే అస్త్ర సన్యాసం చేసిన నేతగా మిగిలారు. ప్రియాంకకు ఆదరణ ఉన్నా ఆమె తల్లి సోనియానే అడ్డుకుంటున్నారన్న భావన ఉంది. ఆమెను కేవలం యూపి రాజకీయాలకు పరిమితం చేశారు. ప్రధాని మోదీకి దీటైన ప్రతిపక్షం జాతీయ స్థాయిలో సిద్ధం కావాలని ప్రజలు కూడా కోరుకుంటున్నా..ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ మాత్రం పెద్దగా ప్రభావం చూపలేకపోతోంది. గట్టి ప్రతిపక్షం ఏదైనా రాగలదా అని కూడా ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు ప్రజల ముందున్న ప్రశ్నకు కెసిఆర్ అన్న మూడక్షరాల సమాధానం వస్తోంది.

- మిగతా 2లో

తెలంగాణలో కొత్తగా 2,398 మందికి

# కోవిడ్

ఖాకీలను వణికిస్తోన్న కరోనా మహమ్మారి

పెద్ద సంఖ్యలో కరోనా బారిన పోలీసులు



హైదరాబాద్,జనవరి14: తెలంగాణలో కోవిడ్ వ్యాప్తి పెరుగుతోంది. అయితే అదే స్థాయిలో రికవరీ రేటు కూడా ఉండటం కొంత వరకు గుడ్‌న్యూస్ అనే చెప్పాలి. ఇక తెలంగాణలో కొత్తగా 24 గంటల వ్యవధిలో 68,525 శాంపిల్స్ టెస్ట్ చేయగా 2,398 మందికి వైరస్ సోకినట్లు తేలింది. ఫలితంగా మొత్తం పాజిటివ్ కేసుల సంఖ్య 7,05,199కి చేరింది. కోవిడ్ కారణంగా ముగ్గురు మృతిచెందారు. దీంతో రాష్ట్రంలో మొత్తం కరోనా మృతుల సంఖ్య 4,052కి చేరింది. కొత్తగా 24 గంటల వ్యవధిలో 1,181 మంది వైరస్ బారి నుంచి కోలుకున్నారు. కొత్తగా కోలుకున్నవారితో కలిపి రాష్ట్రంలో మొత్తం రికవరీల సంఖ్య 6,79,471కి చేరింది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 21,676 యాక్టివ్ కేసులున్నాయి. నేటివరకు రాష్ట్రంలో 3,05,20,564 శాంపిల్స్ టెస్ట్ చేసినట్లు వైద్యారోగ్య శాఖ తెలిపింది. కాగా కొత్తగా నమోదైన కేసుల్లో.. జీహెచ్‌ఎంసీ పరిధిలోనే 1233,రంగారెడ్డి192,మేడ్చల్ 191 కేసులు నమోదయ్యాయి. అయితే రాష్ట్రంలో కరోనా ఆంక్షలను ఈనెల 20 వరకు పెంచడంతో రోజువారీ కేసుల సంఖ్య

- మిగతా 2లో

యూపీలో మొదలైన

## ఎన్నికల సందడి

తొలిదశ నోటిఫికేషన్ విడుదల




న్యూఢిల్లీ,జనవరి14: ఉత్తరప్రదేశ్‌లో మొదటిదశ అసెంబ్లీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల అయింది. నేటినుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. ఈ నెల 21 వరకు నామినేషన్లు ఉంటాయి. ఫస్ట్ ఫేజ్ లో 58 నియోజకవర్గాల్లో పోలింగ్ జరగనుంది. సహరన్ పూర్, కైరానా, షామ్లీ, ముజఫర్ నగర్, బిజ్నోర్, మొరాదాబాద్, రాంపూర్, మీరట్, బాఘ్ పట్, ఘజియాబాద్, ఆగ్రా లాంటి కీలక నియోజకవర్గాల్లో మొదటి దశలోనే పోలింగ్ జరగనుంది. మొత్తం 11 జిల్లాలు ఫస్ట్ ఫేజ్ లో ఓటింగ్ కు వెళ్లనున్నాయి. అయితే అధికార పార్టీ ఇంకా అభ్యర్థులను ప్రకటించలేదు. కాంగ్రెస్ 125 మంది, సమాజ్ వాదీ కూటమి 29 మందితో ఫస్ట్ లిస్ట్ ప్రకటించాయి. ఫిబ్రవరి 10న మొదటి దశ పోలింగ్ జరగనుంది. 403 స్థానాలున్న ఉత్తర ప్రదేశ్ శాసన సభ ఎన్నికలు ఫిబ్రవరి 10 నుంచి మార్చి 7 వరకు ఏడు దశల్లో జరుగుతాయి. ఓట్ల లెక్కింపు మార్చి 10న జరుగుతుంది.

వాతావరణ మార్పుల వల్లే

# ప్రమాదం

ప్రమాదంలో ఎలాంటి కుట్ర కోణం లేదు

హెలికాప్టర్‌లో సాంకేతిక సమస్య తలెత్తలేదు

బిపిన్ రావత్ హెలికాప్టర్ ప్రమాదంపై నివేదిక

ఎంక్వైరీ కమిటి కీలక విషయాలు వెల్లడి



**న్యూఢిల్లీ,జనవరి14:** బిపిన్ రావత్ హెలికాప్టర్ ప్రమాదంపై త్రివిధ దళాల కోర్టు ఆఫ్ ఎంక్వైరీ నివేదికను వెల్లడించింది. ఈ నివేదికలో పలు కీలక విషయాలను బయట పెట్టింది. ఈ ప్రమాదంలో ఎలాంటి కుట్ర కోణం లేదని తేల్చింది. సాంకేతిక సమస్యల కారణంగానే హెలికాప్టర్ కూలిపోయిందని తెలిపింది. కేవలం

- మిగతా 2లో

నెలఖరు నుంచి

## బడ్జెట్ సమావేశాలు

బడ్జెట్ ప్రవేశ పెట్టే అవకాశం

రెండు విడతలుగా బడ్జెట్ సమావేశాలు

పార్లమెంట్ మొత్తంగా శానిటైజేషన్



న్యూఢిల్లీ,జనవరి14: త్వరలో పార్లమెంట్ బ్జడెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈనెల 31 నుంచి పార్లమెంట్ లో బ్జడెట్ సమావేశాలు నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ సభలో బడ్జెట్ ప్రవేశ పెట్టే అవకాశం ఉంది.

- మిగతా 2లో

## తెలంగాణ ప్రజలకు కేసీఆర్, కిషన్‌రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు

రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన గవర్నర్ తమిళిసై



హైదరాబాద్,జనవరి14: తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, రైతాంగానికి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మకరరాశిలోకి సూర్యుని ప్రవేశంతో ప్రారంభమయ్యే ఉత్తరాయణం పుణ్యకాలమని.. ప్రజలు సిరి సంపదలతో, భోగ భాగ్యాలతో తులతూగాలని

- మిగతా 2లో

## ప్రజానాడి




సిద్దిపేట తాగునీటి వ్యవస్థకు

# ప్రశంసలు

అభినందించిన కేంద్ర జలమంత్రిత్వం శాఖ

సమిష్టి కృషి ఫలితమే అన్న మంత్రి హరీష్ రావు

హైదరాబాద్,జనవరి14: సిద్దిపేట జిల్లాకు కేంద్ర త్రాగునీరు, పారిశుధ్ధ్య విభాగం, జలశక్తి మంత్రిత్వ శాఖ ప్రశంస లభించింది. ఈ మేరకు కేంద్ర త్రాగునీరు, పారిశుధ్ధ్య విభాగం, జలశక్తి మంత్రిత్వ శాఖ అడిషనల్ సెక్రెటరీ అరుణ్ బరోక అభినందన లేఖను జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులకు పంపారు. భారత ప్రభుత్వం సిద్దిపేట జిల్లాలో త్రాగునీరు, పారిశుధ్ధ్య విభాగంలో మీ ప్రశంసనీయమైన పనిని , అలాగే జాతీయ స్థాయి లఘు చిత్రాల పోటీ స్వచ్ఛ్ ఫిల్మ్ కా అమృత్ మహోత్సవ్-2021'లో పాల్గొనడాన్ని అభినందిస్తుందనీ లేఖలో పేర్కొన్నారు. భారతదేశం మిషన్ (గ్రామీణ) ఫేజ్-2లో భాగంగా దేశవ్యాప్తంగా 'సంపూర్ణ స్వచ్ఛత' సాధించడానికి సిద్దిపేట జిల్లాలో మీ పనితీరు, లక్ష్యాల సాధన ప్రేరణ ఇస్తుందన్నారు. రానున్న రోజుల్లో సిద్దిపేట జిల్లా త్రాగునీరు, పారిశుధ్ధ్య విభాగాలలో మరింత మంచి పనితీరు కనబరుస్తూ దేశంలో నీ మిగతా జిల్లాలకు స్ఫూర్తిగా నిలుస్తారని ఆశిస్తున్నట్లు కేంద్ర త్రాగునీరు, పారిశుధ్ధ్య విభాగం, జలశక్తి మంత్రిత్వ శాఖ అడిషనల్ సెక్రెటరీ అరుణ్ బరోక అభినందన లేఖలో ఆకాంక్షించారు.

- మిగతా 2లో

## విద్యార్థులు మానసిక క్షోభ అనుభవిస్తున్నారు

**ఫీజు రియంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి**

**దాదాపు 3వేల కోట్ల బకాయిలు పడ్డ ప్రభుత్వం**

**రియంబర్స్‌మెంట్ లేక విద్యార్థుల ఆందోళన**

**భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్**

2లో



నరబలి కేసులో విచారణ

# వేగవంతం

మొండెంలేని తల కేసులో వీడని మిస్టరీ

హత్యా లేక నరబలా అన్న కోణంలో దర్యాప్తు

**నల్లగొండ,జనవరి14:** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన చింతపల్లి నరబలి కేసులో పోలీసులు విచారణ కొనసాగుతోంది. దేవరకొండ నియోజకవర్గంలోని చింతపల్లి మండల పరిధిలో విరాట్‌నగర్ కాలనీలోని మహాంకాళీ మైసమ్మ దేవతా పాదాల వద్ద లభ్యమైన వ్యక్తి తల కేసులో మిస్టరీ వీడింది. హత్యకు సంబంధించి మొండెన్ని రంగారెడ్డి జిల్లా తుర్కయాంజల్ బ్రహ్మణపల్లి ఎక్స్ రోడ్డు సమీపంలో కమ్మగూడెంలో నిర్మాణంలో ఉన్న బిల్డింగ్ వద్ద ఇటుకల గుట్ట మధ్య కనుగొన్నారు. వివరాల్లోకి వెళ్లే.. ఈ నెల 10వ తేదీన చింతపల్లి మండల పరిధిలోని హైదరాబాద్- నాగర్జునసాగర్ జాతీయ రహదారిపై విరాట్‌నగర్ కాలనీలోని మహాంకాళీ మైసమ్మ దేవతా పాదాల వద్ద గుర్తు తెలియని వ్యక్తి తల ఉండడంతో జిల్లావ్యాప్తంగా కలకలం రేగింది. దీంతో ఈ కేసు పోలీసులకు సవాలుగా మారి..

- మిగతా 2లో

# ఎయిర్‌బ్యాగ్స్ తప్పకుండా ఉండాల్సిందే

**మొదటిపేజీ తరువాయి..**

తప్పకుండా ఉండాలనే నిబంధన తీసుకువచ్చిన విషయం తెలిసిందే. అదే కో–ప్యాసింజర్‌కు కూడా ఎయిర్ బ్యాగ్స్ తప్పనిసరి రూల్ 2022 జనవరి 1 నుంచి అమల్లోకి తీసుకువచ్చింది. ఇక తాజాగా ఫోర్ వీలర్‌కు ఆరు ఎయిర్ బ్యాగ్స్ తప్పనిసరి చేస్తూ కొత్త నిబంధనకు ఆమోదం తెలిపింది కేంద్ర ప్రభుత్వం. ప్యాసింజర్‌ల భద్రత నేపథ్యంలో ఈ ఎయిర్ బ్యాగ్స్ నిబంధన తీసుకువచ్చింది కేంద్రం. ఈ మేరకు కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ట్వీట్ చేశారు. ఈ ఎయిర్ బ్యాగ్స్ ఉండటం వల్ల వాహనంలో వెనుక కూర్చున్న ప్రయాణికులకు భద్రత ఉంటుంది. 8 మంది వరకు ప్రయాణించే ఫోర్ వీలర్ వాహనంలో ఈ ఎయిర్ బ్యాగ్స్ ఉంటే భద్రత ఎక్కువగా ఉంటుందని ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. ఎం1 వాహన కేటగిరిలో నాలుగు అదనపు ఎయిర్ బ్యాగ్స్ ఉండేలా చర్యలు చేపట్టింది కేంద్రం.

## తెలంగాణ ప్రజలకు కేసీఆర్, కిషన్‌రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు

**మొదటిపేజీ తరువాయి..**

ఆకాంక్షించారు. స్వరాష్ట్రంలో సాగునీటి రంగాన్ని అభివృద్ధి చేసుకోగలిగామని, పంటపెట్టుబడి సాయం, పలు రైతు సంక్షేమ పథకాలు, పటిష్ట చర్యలతో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంలో నిత్య సంక్రాంతిని నెలకొల్పిందని సీఎం అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా తెలంగాణలో వ్యవసాయం అనుబంధ రంగాలలో పండుగ వాతావరణం నెలకొల్పామన్నారు. తెలంగాణ వ్యవసాయానికి రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటిలాగే అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఎన్ని కష్టాలెదురైనా సమర్థవంతంగా ఎదుర్కుంటామని, రైతుల జీవితాల్లో నిత్య సంక్రాంతులను కొనసాగించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని సిఎం కేసీఆర్ పునరుద్ఘాటించారు. ప్రజలంతా కరోనా నిబంధనలు పాటిస్తూ, సంక్రాంతి పండుగను పచ్చదనం నడుమ ఆనందంగా జరుపుకోవాలని సీఎం కేసీఆర్ కోరారు. కొవిడ్‌ను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్ తీసుకోవాలని.. 60 ఏళ్ల పైబడిన వారందరూ తప్పనిసరిగా బూస్టర్ డోసు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ మాస్కు ధరించి, భౌతిక దూరం పాటించాలని కోరారు. హైదరాబాద్ ముషీరాబాద్ నియోజకవర్గంలోని గాంధీనగర్ డివిజన్‌లో నూతన సీసీ రోడ్డు, కమ్యూనిటీ భవనం నిర్మాణాల పనులను కిషన్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్, స్థానిక కార్పొరేటర్ పావని పాల్గొన్నారు. పండుగల సందర్భంగా ప్రతి ఒక్కరూ కొవిడ్ నిబంధనలు పాటించాలని, మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజల సహకారం లేకుండా కరోనాను అరికట్టలేము. వైరస్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్ రెండు డోసులూ తీసుకోవాలి. కొవిడ్ నివారణకు కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోంది. ప్రతి ఒక్కరూ విధిగా మాస్కులు ధరించి, భౌతిక దూరం పాటించాలని మంత్రి అన్నారు. కేంద్రం అందించే నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పనులను పూర్తి చేస్తామని కిషన్ రెడ్డి తెలిపారు. సంక్రాంతి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన కేంద్ర మంత్రి.. కొవిడ్ నిబంధనలకు అనుగుణంగా పండుగ జరుపుకోవాలని సూచించారు. సంక్రాంతి పండగ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ఆయన నివాసంలో సంబరాలు జరుపుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి సరదాగా గంగిరెద్దు విన్యాసాలను తిలకించారు. రాష్ట్ర ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో రైతు బంధు ద్వారా ప్రభుత్వం ఇప్పటి వరకూ 50వేల కోట్ల నిధులను విడుదల చేసిందని అన్నారు. రైతులు సంక్రాంతిని రైతుబంధు సంబురాలుగా నిర్వహించుకుంటున్నారని అన్నారు. ÷లంగాణ ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు కట్టుబడి వుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ చేయూతతో రైతు పండగను ఘనంగా నిర్వహించుకుంటున్నారని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణలో అన్ని వర్గాలు ఎంతో సంతోషంగా ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలందరికి రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సమృద్ధి పండిన పంటలు ఇంటికి వచ్చిన వేళ ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా ప్రజలు కోవిడ్ నిబంధనలు పాటించి పండుగ జరుపుకోవాలని సూచించారు. కోవిడ్ నిబంధనలు పాటిస్తూ ఓమిక్రాన్ వేరియంట్ వ్యాప్తిని నిరోధించాలని ప్రజలకు ఆమె విజ్ఞప్తి చేశారు.

## ఫ్రెంచి, తెలుగు మహా నిఘంటువు ప్రచురణ

**తోడ్పాటును అందిస్తానన్న జూలూరి**

హైదరాబాద్,జనవరి14: ఫ్రెంచి, తెలుగు మహా నిఘంటువు ప్రచురణకు తెలంగాణ సాహిత్య అకాడమి సిద్ధంగా ఉందని సుమారు 1500 పేజీలతో వెలువడనున్న ఈ గ్రంథానికి తెలంగాణ సాహిత్య అకాడమి సంపూర్ణ సహాయ సహకారాలను అందజేస్తుందని చైర్మెన్ జూలూరు గౌరీశంకర్ తెలిపారు. రవీంద్రభారతిలో ప్రొఫెసర్ డానియల్ నెజాక్స్ జూలూరుతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వందల ఏళ్లుగా తెలుగు భాష, సంస్కృతులతో అనుబంధం కలిగి ఉన్న పారిస్ లో తెలుగు సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలపైన ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని ఫ్రెంచ్ రచయిత, తెలుగు అధ్యయనవేత్త ప్రొఫెసర్ డానియల్ నెజాక్స్ తెలంగాణ సాహిత్య అకాడమి చైర్మెన్ జూలూరు గౌరీశంకర్‌ను కోరారు. మూడున్నర దశాబ్దాలకు పైగా తెలుగు భాషతో, తెలుగు ప్రజలతో అనుబంధం కలిగి ఉన్న తాను పారిస్‌లో తెలుగు పైన ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించాలని భావిస్తున్నట్లు చెప్పారు. అది తన జీవితకాల కోరిక అన్నారు. తెలంగాణ ప్రభుత్వ సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని భావిస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా జూలూరు మాట్లాడుతూ పారిస్‌లో తెలుగు భాష, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన సంతోషదాయకమని, ముఖ్యమంత్రి కేసీఆర్, క్రీడా సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ లతో మాట్లాడిన తరువాత నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. తెలుగు ? ఫ్రెంచి మహా నిఘంటు కోసం డానియల్ చేస్తున్న కృషిని ఈ సందర్భంగా అభినందించారు.

## విద్యార్థులు మానసిక క్షోభ అనుభవిస్తున్నారు

**ఫీజు రియంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి**

**దాదాపు 3వేల కోట్ల బకాయిలు పడ్డ ప్రభుత్వం**

**రియంబర్స్‌మెంట్ లేక విద్యార్థుల ఆందోళన**

**భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్**



హైదరాబాద్,జనవరి14: రాష్ట్ర ప్రభుత్వం బీసీ విద్యార్థులకు ఫీజు రీయంబర్స్ మెంట్, ఉపకార వేతనాలను వెంటనే చెల్లించాలని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ డిమాండ్ చేశారు. గత రెండేళ్లుగా బీసీ విద్యార్థులకు ఫీజు రీయంబర్స్ మెంట్, ఉపకార వేతనాలు చెల్లించకపోవడంతో ప్రభుత్వం దాదాపు 3 వేల కోట్లు బకాయిపడినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కళాశాల యాజమాన్యాలు ఫీజులు కట్టాలంటూ విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నాయన్నారు. సర్టిఫికెట్లు ఇవ్వట్లేదు ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల దాదాపు 14 లక్షల మంది బీసీ విద్యార్థులు మానసిక క్షోభ అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజులు చెల్లించకపోవడంతో బీటెక్, బీఈ, ఎంటెక్, ఎంబీఏ, ఎంసీఏ వంటి కోర్సులు పూర్తి చేసినా కాలేజీ యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇచ్చేందుకు నిరాకరిస్తున్నాయని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇంజినీరింగ్, మెడిసిన్, డిగ్రీ, పీజీ కోర్సులకు ఫీజులు ఎంత ఉంటే అంత ప్రభుత్వమే చెల్లించేదని గుర్తు చేశారు. తెరాస ప్రభుత్వం వచ్చాక ఫీజు రీయంబర్స్ మెంట్ పథకానికి తూట్లు పొడిచిందని మండిపడ్డారు. ఆ జీవోను సవరించాలి10 వేల లోపు ర్యాంకు వచ్చిన వారికి మాత్రమే ఫీజులు పూర్తిగా మంజూరు చేస్తూ ఆ పై ర్యాంకు వచ్చిన వారికి 35 వేలు మాత్రమే చెల్లిస్తోందని బండి సంజయ్ తెలిపారు. దీంతో మిగిలిన ఫీజు కట్టలేక విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఫీజు రీయంబర్స్ మెంట్, ఉపకార వేతనాలను తక్షణమే చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి ప్రభుత్వంలో మాదిరిగానే ఇంజినీరింగ్, మెడిసిన్, ఐఐటీ వంటి ప్రొఫెషనల్ కోర్సులు చదివే వారికి పూర్తిగా ఫీజులు చెల్లించేలా జీవో నం.18ను సవరించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## నరబలి కేసులో విచారణ వేగవంతం

**మొదటిపేజీ తరువాయి..**

హతుడి వివరాలను సోషల్ మీడియోలో పోస్టు చేస్తూ హతుడి సూర్యాపేట జిల్లా పాలకవీడు మండల పరిధిలోని శూన్యంపహడ్‌కు చెందిన జైహింద్ నాయక్‌గా గుర్తించారు. కానీ హతుడి మొండెం కోసం పోలీసులు 8 బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చేపట్టారు. జిల్లా ఎస్పీ రెమా రాజేశ్వరి ఈ కేసును సీరియస్‌గా తీసుకుని సీసీఎస్ డిఎస్పీ మొగులయ్యకు ఈ కేసు గాలింపు బాధ్యతలు అప్పగించారు. దీంతో మొగులయ్య ఆధ్వర్యంలో పోలీసులు పకడ్బందీగా పలు కోణాల్లో కేసును దర్యాప్తు చేపట్టారు. ప్రధాన సెంటర్లలో సీసీ పుటేజ్‌లను పరిశీలించారు. దీంతో రంగారెడ్డి జిల్లా తుర్కయాంజల్ బ్రహ్మణపల్లి ఎక్స్ రోడ్డు సమీపంలో కమ్మగూడెంలో నిర్మాణంలో ఉన్న బిల్డింగ్ వద్ద ఇటికల మధ్య తలలేని మొండెంను కనుగొన్నారు. రంగారెడ్డి జిల్లా తుర్కయాంజల్‌లో హత్యచేసి తలను నల్గొండ జిల్లాలో వేయడంపై పోలీసులు నిందితుల వేటలో పడ్డారు. మొండాన్ని హైదరాబాద్ ఉస్మానియాకు తరలించారు. ఇది హత్యా లేక నరబలా అన్న కోణంలో దర్యాప్తు సాగిస్తున్నారు. నాలుగు రోజులు క్రితం చింతపల్లి మహంకాళి విగ్రహం వద్ద జైహింద్ నాయక్ తలను, అలాగే మొండెన్ని తుర్కయాంజల్ సూరజ్ కాలనీలోని ఓ భవనంలో పోలీసులు గుర్తించారు. మొడెం కోసం గాలిస్తుండగా, ఆరునెలలుగా ఆ భవనంలో జైహింద్ నాయక్ నిద్రించేవాడని అక్కడకు వెళ్లగా... భవనంలో ఇటుకల కింద మొండెం బయటపడింది. దుస్తులు, ఇతర వస్తువులు ఆధారంగా మొండెం జైహింద్ నాయక్‌దిగా నిర్ధారించారు. అయితే... సాంకేతికంగా ధృవీకరించేందుకు నమూనాలను డీఎస్ఏ కోసం పంపారు. అయితే ఇది నరబలా?... లేక ఉద్దేశపూర్వకంగా హత్య చేశారన్న కోణంలో విచారణ సాగుతోంది. తుర్కయాంజల్‌లో హత్య చేసి తలను యాభై కిలో మీటర్ల దూరంలో పడేయడంతో తెలిసిన వారు ఎవరైనా హత్య చేశారన్న దానిపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

## నెలఖరు నుంచి బడ్జెట్ సమావేశాలు

**మొదటిపేజీ తరువాయి..**

మరోవైపు దేశ వ్యాప్తంగా కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో నిబంధనలు పాటిస్తూ.. పార్లమెంట్ సమావేశాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పార్లమెంట్‌లో సానిటేషన్ పనులు, ఇతర ఏర్పాట్లు ముమ్మరం చేశారు. పనులు సాగుతున్న తీరును లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఇప్పటికే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే బ్జడెట్ సమావేశాలకు పార్లమెంట్‌లో సన్నాహాలు జరుగుతున్నాయని తెలిపారు. ఒమిక్రాన్ వ్యాప్తి నేపథ్యంలో ఎంపీలు, సిబ్బంది అంతా సురక్షితంగా ఉంటారని, సమావేశాలు మెరుగ్గా సాగుతాయని బిర్లా ఆశాభావం వ్యక్తం చేశారు. కరోనా మహమ్మారిపై సమీక్ష నిర్వహించి, సురక్షితంగా సభలను నిర్వహిం చేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ చైర్మన్ ఉభయ సభల ప్రధాన కార్యదర్శులను ఆదేశించారు. మరోవైపు భారత్‌లో తాజాగా రోజువారీ కరోనా కేసులు 2.62 లక్షలకు చేరాయి. మూడు వందలకు పైగా మరణాలు నమోదయ్యాయి. మహారాష్ట్రలో కొత్తగా 46,406 కేసులు, 36 మరణాలు నమోదు అయ్యాయి.



## తెలంగాణలో కొత్తగా 2,398 మందికి కోవిడ్

**మొదటిపేజీ తరువాయి..**

కాస్త తగ్గే అవకాశం కనిపిస్తోంది. ప్రజలంతా కరోనా నిబంధనలు పాటిస్తే కేసుల సంఖ్యను అదుపులో ఉండే అవకాశముందని వైద్య నిపుణులు చెబుతున్నారు. కరోనా థర్డ్ వేవ్ ఇప్పుడు అందరినీ కలవరపెడుతోంది. సెకండ్ డోస్ వ్యాక్సిన్ పూర్తిచేసుకున్న వారిపైనా కరోనా దాడి చేస్తుండడంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో పోలీసు అధికారులతో పాటు పోలీసు సిబ్బంది పెద్ద సంఖ్యలో కరోనా బారినపడుతున్నారు.. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా గత వారం రోజులుగా కరోనా కేసులు గణనీయంగా పెరుగుతున్నాయి. క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై పనిచేసే పోలీసు ఉద్యోగులు కరోనా బారిన పడుతున్నారు. వారం రోజుల్లోనే ఉమ్మడి వరంగల్ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది పదుల సంఖ్యలో కరోనా బారిన పడటం ఆందోళన కలిగిస్తోంది. కరోనాకు గురైన వారిలో అధికారులు, కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్లు, స్టేషన్ సిబ్బంది ఉన్నారు. తాజాగా కేయూ పోలీస్ స్టేషన్ సీఐ జనార్దన్‌రెడ్డికి, జఫర్‌గడ్ ఎస్సై మాధవ్ కరోనా బారినపడ్డారు. మూడు రోజుల క్రితం వరంగల్ మట్టెవాడ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ముగ్గురు కానిస్టేబుళ్లకు కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. కమలాపూర్ పీఎస్‌లో నలుగురు కానిస్టేబుళ్లు, మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ముగ్గురు కానిస్టేబుళ్లు, కేసముద్రం పోలీస్ స్టేషన్‌లలో ఇద్దరు కానిస్టేబుళ్లు, ఏటూరు నాగారం స్టేషన్‌లో ఇద్దరు, తొర్రూరు స్టేషన్‌లో ఇద్దరు, దుగ్గొండి స్టేషన్‌లో ఒకరు, పర్వతగిరి పోలీసుస్టేషన్‌లో ఒక్కరు కరోనాతో బాధపడుతున్నారు. నర్సంపేట పోలీస్ స్టేషన్‌లో ముగ్గురికి పాజిటివ్ వచ్చింది. ఇందులో ఒక ఏఎస్సై, డ్రైవర్ హోమ్ గార్డ్, మరో కానిస్టేబుల్ ఉన్నారు. తాజాగా ఐనవోలు జాతర బందోబస్తుకు వెళ్లిన పోలీసులకు కరోనా టెస్టులు చేస్తే ముగ్గురికి పాజిటివ్ రావడంతో వారిని వెంటనే ఐసోలేషన్‌కి పంపించారు అధికారులు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పోలీస్ సిబ్బందికి బూస్టర్ డోస్ పంపిణీని వేగవంతం చేశారు. జాతర బందోబస్తుకు వస్తున్న వారికి ఎప్పటికప్పుడు పోలీసు అధికారులు మస్కులు అందించడం, శానిటైజరర్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. కరోనా లక్షణాలు ఉన్నాయి అంటే చాలు పోలీసు క్యాంపు దగ్గరే టెస్ట్ చేసి మిగిలిన వాళ్లకు సోకకుండా చర్యలు తీసుకుంటున్నారు. కరోనా రెండో వేవ్ లో కరోనా బారిన పడి చనిపోయిన వారిని జ్ఞాపకాలు మరువక ముందే మరో సారి కరోనా బారిన పడుతున్న పోలీసు సిబ్బంది వణికిపోతున్నారు. వ్యాక్సిన్ వేసుకున్న వారిని సైతం కరోనా పీడిస్తుండటంతో సిబ్బందిలో గుబులు నెలకొంది. జాగ్రత్తలు పాటిస్తున్నా.. కరోనా బారిన పడాల్సి వస్తోందని సిబ్బంది అధికారుల దగ్గర వాపోతున్నారు.

## వాతావరణ మార్పుల వల్లే ప్రమాదం

**మొదటిపేజీ తరువాయి..**

వాతావరణంలో వచ్చిన మార్పులే ఈ ప్రమాదానికి కారణమని వెల్లడించింది. సిడిఎస్ జనరల్ బిపిన్ రావత్ సహా 14 మంది మృతి చెందిన హెలికాప్టర్ ప్రమాదంపై దర్యాప్తు అనంతరం ప్రాథమిక సమాచారం వెలుగులోకి వచ్చిందని భారత వైమానిక దళం ఈ వివరాలను తెలిపింది . 2021 డిసెంబర్ 8న జరిగిన %వీఱ–17 ఎ%5 హెలికాప్టర్ క్రాష్‌పై ట్రై–సర్వీస్ ఇన్వెస్టిగేషన్ దాని ప్రాథమిక ఫలితాలలో ఫ్లైట్ డేటా రికార్డర్, కాక్‌పిట్ వాయిస్ రికార్డర్‌ను విశ్లేషించిందని %×ూఖీ% తెలిపింది. ఈ హెలికాప్టర్ ప్రమాదానికి మెకానికల్ వైఫల్యం, కుట్ర లేదా నిర్లక్ష్యం కారణం కాదని పేర్కొంది. ప్రాథమిక ఫలితాల ప్రకారం.. లోయలో వాతావరణ పరిస్థితులలో



అనూహ్య మార్పు వచ్చింది. దీని కారణంగా హెలికాప్టర్ మేఘాలలో కూరుకుపోయి కూలిపోయింది. మేఘాల కారణంగా పైలట్ కంగారు పడి హెలికాప్టర్ అదుపు తప్పి నేలను ఢీకొట్టింది. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకోవడానికి దర్యాప్తు బృందం అందుబాటులో ఉన్న సాక్షులందరినీ విచారించింది. ఇవే కాకుండా ఫ్లైట్ డేటా రికార్డర్, కాక్‌పిట్ వాయిస్ రికార్డర్‌లను విశ్లేషించారు. దాని ఫలితాల ఆధారంగా, కోర్ట్ ఆఫ్ ఎంక్వైరీ కొన్ని సిఫార్సులు చేసింది. అవి సమీక్షించబడుతున్నాయి. ఎయిర్ చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ వీఆర్ చౌదరి, ఎయిర్ మార్షల్ మన్వేంద్ర సింగ్ నేతృత్వంలోని ట్రై–సర్వీసెస్ ఇన్వెస్టిగేషన్ టీమ్ ఈ ప్రమాదానికి గల కారణాలను అధికారికంగా వెల్లడించింది. జనవరి 5న ఆయన రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు విచారణలో వెల్లడైన అంశాలను తెలియజేశారు. తమిళనాడులోని కూనూర్‌లో కుప్పకూలిన హెలికాప్టర్ పూర్తిగా పైలట్ ఆధీనంలో ఉన్నట్లు సమాచారం. కానీ మేఘాల కారణంగా అది అతని ఆధీనంలో ఉన్నప్పటికీ కూలిపోయింది. %ఖూ% ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ ప్రకారం, అటువంటి ప్రమాదాలలో పైలట్లు లేదా సిబ్బందికి ప్రమాదం గురించి ముందుగా ఊహించలేరని వెల్లడించింది. డిసెంబర్ 8న, %జణూ% రావత్, అతని భార్య మధులికా రావత్, మరో 12 మంది ఆర్మీ సిబ్బంది సూలూర్ ఎయిర్‌బేస్ నుండి వెల్లింగ్టన్ ఎయిర్‌బేస్‌కు హెలికాప్టర్‌లో బయలుదేరారు. హెలికాప్టర్ గమ్యస్థానానికి చేరుకోవడానికి కొన్ని నిమిషాల ముందు సూలూరు ఎయిర్‌బేస్ కంట్రోల్ రూమ్‌కు హెలికాప్టర్‌తో సంబంధాలు తెగిపోయాయి. దీని తర్వాత హెలికాప్టర్ కుప్పకూలినట్లు సమాచారం. ప్రమాదానికి ముందు హెలికాప్టర్ తక్కువ ఎత్తులో ఎగురుతున్నట్లు, మేఘాల మధ్య ఉన్నట్లు స్థానికులు రికార్డు చేసిన హెలికాప్టర్ వీడియోలో తేలింది. ఈ ప్రమాదంలో బ్రిగేడియర్ ఎల్ఎస్ లిద్దర్, లెఫ్టినెంట్ కల్నల్ హర్జిందర్ సింగ్, గ్రూప్ కెప్టెన్ వరుణ్ సింగ్ సహా మరో 13 మంది మరణించారు.

## ప్రత్యామ్నాయ రాజకీయ వేదిక కోసం జనం చూపు

**మొదటిపేజీ తరువాయి..**

మోదీ, అమిత్ షాల గురించి ప్రజలకు తెలుసు. కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారనీ తెలుసు. అయితే వారి వల్ల దేశ ఆర్థిక ప్రగతిలో పెద్దగా మార్పు రాలేదన్న ఆందోళన సర్వత్రా ఉంది. కరోనా తదనంతర పరిస్థితుల కారణంగా ఆర్థిక స్థితి కుదేలయ్యింది. సామాన్యులు బతకడమే కష్టంగా మారింది. బలమైన ప్రత్యామ్నాయం లేకపోవడం వల్ల మోదీ వైపే ప్రజలు మొగ్గు చూపిస్తున్నారు. 370 ఆర్టికల్ రద్దు, ముస్లిం మహిళల రక్షణకు ట్రిబుల్ తలాక్ చట్టం తేవడం, అమోధ్య సమస్యకు పరిష్కారం చూపడం, రక్షణరంగంలో బలంగా నిలవడం వంటివన్నీ ప్రజల దృష్టిలో మోడీని హీరోగా నిలిపాయి. ఇవన్నీచూపి మోడీ తనకు కొట్టించే వక్త కావాలని కూడా ప్రజలు కోరుకుంటున్నారు. దేశంలో ఇప్పుడున్న రాజకీయ నేతలకు రాజకీయ నిబద్ధత, అవగాహన లేదు. అలాగే భారత రాజకీయాలు, ప్రపంచరాజకీయాలను బాగా తెలిసిన వారు అయి ఉండాలి. అలా ఎవరయినా జాతీయ రాజకీయాల్లో ప్రవేశించినా మిగతా విపక్ష పార్టీల మద్దతు అవసరం. అన్ని పార్టీలు భేషజాలు వీడి ప్రత్యామ్నాయం చూపడంకోసం ముందుకు రావాలి. కెసిఆర్ కూడా జాతీయ రాజకీయాల్లోకి ఎంటర్ అయ్యేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నట్లుగా కనిపిస్తోంది. కెసిఆర్ ఇటీవల వేస్తున్న అడుగులు రాబోయే రోజుల్లో జరిగే మార్పును సూచిస్తున్నదని భావిస్తున్నారు. జాతీయ రాజకీయాలను తన గుప్పిట్లోకి తెచ్చుకునేందుకు వ్యూహం పన్నడం ఖాయంగా కనిపిస్తోంది. సాగు



నచ్చినరీతిలో దేశంలో ఉన్న ప్రభుత్వరంగ ఆస్తులను అనుయాయులకు కట్టబెడుతున్నారు. లాభాల్లో ఉన్న ఎల్ఐసి లాంటి సంస్థలతో పాటు లాభాలు తెచ్చి పెట్టే సంస్థలను కూడా తెగనమ్మేస్తున్నారు. దీంతో యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలకు గండిపడుతోంది. ఈ కారణంగా ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉంది. అర్థికంగా ప్రజలు రోజురోజుకూ దిగజారుతున్నారు. డాలర్ విలువ పెరుగుతోంది. రూపాయికి విలువ లేకుండా పోయింది. బంగారం ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. రైతులకు గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. నిరుద్యోగ సమస్య తీవ్రంగా వేధిస్తోంది. ఈ నేపథ్యంలో బలమైన విపక్షం కావాలని మోడీని మాటలతోనే బురిడీ చట్టాలకి వ్యతిరేకంగాదేశ వ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు కొనసాగడం, ఏడాదిగా రైతులు పట్టువీడకుండా ఆందోళనలు సాగిస్తున్నా మోడీ చలించడం లేదు. అందుకే ఈ సమస్యలను భుజాన వేసుకోవడం ద్వారా జాతీయ రాజకీయాలను శాసించడం అంత సులువు కాదు. దీనికితోడు భారదేశ ప్రజలను ఆకట్టుకునేలా అవసర మైన పదజాలం, భావజాలం ఉన్న వ్యక్తి కావాలి. కెసిఆర్, జగన్, స్టాలిన్, మమతా బెనర్జీ, అఖిలేశ్ నవీన్ పట్నాయక్, ఇలా తలా ఓ చేయివేస్తే దేశంలో మోడీకి వ్యతిరేకంగా ఓ బలమైన విపక్షం ఆవిష్కృతం కాగలదు. అయితే వీరందరినీ ఒకే కటట్గా తీసుకుని రాగల శక్తి కూడా కావాలి. అప్పుడే మార్పు సాధ్యం.

## సినీ ఫక్కీలో దోపిడీకి యత్నం

నిజామాబాద్,జనవరి14: సినీ ఫక్కిలో బస్సు దోపిడీకి యత్నించారు గుర్తు తెలియని దుండగులు. ఈ ఘటన నిజామాబాద్ జిల్లాలో చోటు చేసుకుంది. భైంసా నుంచి నవీపేట్ మీదుగా హైదరాబాద్‌కు భైంసా డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు తెల్లవారుజామున బయలు దేరింది. అయితే నవీపేట్ మండలం అబ్బాపూర్ (ఎం) గ్రామ సమీపంలోకి బస్సు రాగానే నలుగురు దుండగులు రాళ్లతో బస్సుపైకి దాడి చేసి దోపిడీ యత్నించారు. దీంతో ప్రతిఘటించిన ప్రయాణీకులు.. గట్టిగా కేకలు వేయడంతో ఆ నలుగురు దుండగులు పారిపోయారు. వెంటనే డ్రైవర్ బస్సును నేరుగా పోలీస్ స్టేషన్‌కు తరలించాడు. అంతేకాకుండా డ్రైవర్, ప్రయాణికుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దాడి చేసిన వారి గురించి గాలింపు చర్యలు చేపట్టారు.



## చిన్నారుల ముగ్గుల, కైట్ ఫెస్టివల్‌ను సందర్శించిన చైర్ పర్సన్

**జగిత్యాల జనవరి 14 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణంలో మినీ స్టేడియంలో బాస్కెట్ బాల్ నేర్చుకుంటున్న చిన్నారులు నిర్వహించిన ముగ్గుల పోటీలు, మరియు కైట్ ఫెస్టివల్ ను సందర్శించి చిన్నారులను అభినందించిన మున్సిపల్ చైర్పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్. వారి వెంట స్థానిక కౌన్సిలర్ చుక్క నవీన్, అల్లె గంగసాగర్, తెరాస నాయకులు శీలం ప్రవీణ్, వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ టీవీ సూర్యం, నిర్వాహకులు శ్రీరామ్, శశి తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ క్రీడా సామగ్రి అందజేత

**రుద్రంగి జనవరి 14 (ప్రజామంటలు):** చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో జరుగుతున్న వేములవాడ నియోజక వర్గ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వాహకులకు



చందుర్తి గ్రామానికి చెందిన సీనియర్ క్రీడాకారుడు (క్రీడా అసోసియేషన్ మండల ప్రెసిడెంట్) మహమ్మద్ అజ్జు వాలీబాల్ క్రీడా సామగ్రి అందజేశారు. గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్నట్లు మహమ్మద్ అజ్జు భాయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రుద్రంగి పీఈటీలు వేణు, దేవయ్య, టోర్నమెంట్ నిర్వాహకులు రమేష్, దినేష్, శరత్ రావు, నవీన్ క్రీడాకారులు పాల్గొన్నారు.



జనగామ డిసిసి పి.సీతారామ్ ను కలిసి పూల బోకె ఇచ్చి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన తెరాస స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గ కో-ఆర్డినేటర్ (జిల్లా కబడ్డీ అసోసియేషన్ సభ్యులు) మంద రమేష్, మైనార్టీ సెల్ జిల్లా నాయకులు మహ్మద్ యాకూబ్, టిఆర్ఎస్ మండల, జిల్లా నాయకులు నూనావత్ అంజయ్య నాయక్, గుగులోతు రాజు నాయక్, బొల్లం రాజశేఖర్.



జనగామ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరావును కలిసి బొకేతో స్వాగతంబ పలికిన తెలంగాణ సాంస్కృతిక రథసారథులు. పాల్గొన్న జనగామ శంకర్, గట్ట గళ్ళ సంజీవ, భానోత్ గణేష్, కారుపోతుల సోమన్న, బావంవల్ల పల్లి చిరంజీవి, కెమిడి కనకరాజు.

## అకాల వర్షాలతో అన్నదాతలు ఆగమాగం

**తరిగొప్పుల జనవరి14 (ప్రజామంటలు):** రైతు ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షాలు కురవడంతో పంటలు దెబ్బతిన్నాయి. ప్రభుత్వం ఆరుతడి పంటలు వేయాలని సూచిస్తుడండతో తరిగొప్పుల మండల కేంద్రానికి చెందిన ఎర్రవెల్లి ఎల్లయ్య ఎకరం విస్తీర్ణంలో జోవారు, జొన్న సాగు చేశాడు. ఉరుములు, మెరుపులు ఈదురు గాలులతో కూడిన వర్షానికి పంట నేలకొరిగి దెబ్బతిన్నది. దెబ్బతిన్న పంటల



వివరాలను వ్యవసాయ అధికారులతో క్షేత్రస్థాయిలో సర్వే చేయించి రైతులకు ప్రభుత్వం సహాయం అందజేయాలని రైతులు తమ గోడును వెలిబుచ్చుతున్నారు.

# సీనియర్ సిటీజన్ల సంక్రాంతి సంబరాలు

**జగిత్యాల జనవరి 14 (ప్రజామంటలు):** తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అస్సోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్వర్యంలో భోగి, సంక్రాంతి పండుగల సంబరాలు జిల్లా కేంద్రంలో కోవిడ్ నిబంధనల మేరకు నిర్వహించారు. టీఎన్జీవో జిల్లా సమావేశ మందిరంలో ఈ సందర్భంగా సీనియర్ సిటీజన్స్, పెన్షనర్స్ అస్సోసియేషన్ ల జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ ఆంగ్ల సంవత్సరంలో తెలుగు రాష్ట్రాల సంస్కృతి, సంప్రదాయాలకు, ఆచార వ్యవహారాలకు పెద్ద పీట వేసే పండుగ సంక్రాంతి అన్నారు. ఒమిక్రాన్ మహమ్మారి భోగి మంటల్లో నిర్మూలించబడాలని, ఈ సంక్రాంతి పండుగ ప్రజలకు భోగ భాగ్యాలు, సుఖ సంతోషాలు దరి చేరాలనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు భోగ శశిధర్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.డీ.వకీల్ మాట్లాడుతూ సీనియర్ సిటీజన్స్ సమాజానికి మార్గదర్శకులని కొనియాడారు. వివిధ రంగాల్లో రాణించిన విశిష్ట మహిళలను కమల, విజయ లక్ష్మి,



కరుణ, గంగమ్మ, గౌరిశెట్టి పద్మావతి, పద్మలను పట్టు శాలువాలతో, విశిష్ట మహిళా అవార్డు మెమోంటోలతో వకీల్,శశిధర్, హరి ఆశోక్ కుమార్ లు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆవరణలో భోగి మంటలు వేశారు. నువ్వుల బెల్లం పంచుకొంటూ నూరేళ్లు బతుకాలని,అల్లమోల తింటూ బెల్లమోల మాట్లాడలంటూ ఒకరి నొకరు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ ఉద్యోగుల అధ్యక్షుడు ఎం.డీ. వకీల్, టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు భోగ శశిధర్, రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కృష్ణా రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ జీ.ఆర్. దేశాయ్, జిల్లా సీనియర్ సిటీజన్స్ కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, పెన్షనర్స్ జిల్లా కార్యదర్శి బొల్లం విజయ్, సహాయ అధ్యక్షులు రఘుపతి, పి.సి. హన్మంత్ రెడ్డి, కోశాధికారి వెలముల ప్రకాశ్, ఒద్దినేని పురుషోత్తమ రావు, పూసాల ఆశోక్ రావ్, ఈశ్వరయ్య, మానాల కిషన్, పి.మనోహర్ రావు, రమణ, శ్యామ్ సుందర్, సత్యనారా యణ, మున్సిపల్, యాకూబ్, విద్యాసాగర్, పబ్బా శివానందం, రెవెన్యూ యాకూబ్, రాజ్ మోహన్, హన్మండ్లు, సింగం గంగాధర్, కరుణ, అరిగెల విజయ లక్ష్మి, గంగమ్మ, కమల, గౌరిశెట్టి పద్మావతి, సీనియర్ సిటీజన్స్, పెన్షనర్స్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా పీవీ రథోత్సవం

### ఏర్పాట్లు పరిశీలిస్తున్న పీవీ మదన్ మోహన్

**భీమదేవరపల్లి జనవరి 14 (ప్రజామంటలు):** వంగర వీరభద్ర రథోత్సవం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జర్గుతున్నాయని తెలంగాణ వంటగ్యాస్ డీలర్ల మీడియా సమన్వయకర్త, పి.వి.మదన్ మోహన్ తెలిపారు. కోవిడ్ నిబంధనలు పాటిస్తూ ప్రజలు పాల్గొనాలని ఆయన కోరారు.

తెలంగాణ జిల్లాలో పేరొందిన కొత్తకొండ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా జనవరిలో నిర్వహించే జాతరలో భాగంగా భోగి తదుపరి సంక్రాంతి నాడు బండ్లు తిరిగే కార్యక్రమం నిర్వహిస్తారని అన్నారు. ఈ నేపథ్యంలో వంగర గ్రామానికి చెందిన పి.వి.నరసింహారావు కుటుంబీకులు తమ ఇలవేల్పు వీరభద్ర స్వామి కొరకు గత తొమ్మిది దశాబ్దాల కాలంగా వంగర నుండి కొత్తకొండ వరకు ప్రత్యేకంగా తయారు చేసిన రథాన్ని బండ్లు తిరిగే రోజున కొత్తకొండ జాతరకు పంపే ఆనవాయితీ



కొనసాగుతోందని అన్నారు. ఈ రథాన్ని తయారు చేసేందుకు చక్రాలు, యిరుసు తదితర బాగాలు కలపతో తయారు చేయబడి వుంటాయని అన్నారు.

ఆనవాయితీగా చక్రాలు కొల్ల మల్లారెడ్డి, రాజిరెడ్డి కటుంబానికి చెందిన వారు అందిస్తారని తెలిపారు. రథాన్ని లాగేందుకు కాడెడ్లను యితర రైతులు సమకూర్చుతారని, గతంలో ఈ రథోత్సవం నిర్వహణకు అయ్యే ఆర్థిక సహకారాన్ని స్వర్గీయ పి.వి.నరసింహారావు, రాజేశ్వర్ రావు అందించగా తదనంతరం పి.వి.కుమారుడు ప్రభాకర్ రావు ఈ భాధ్యతలు తీసుకున్నారని తెలిపారు. ఈ రథోత్సవం పూర్తిగా యాదవ సాంప్రదాయ శివ సత్తుల పూనకాలు, డోలు దప్పు విన్యాసాలు, మహిళల కోలాటల మధ్య పి.వి.స్వగ్రుహం నుండి శనివారం పన్నెండు గంటలకి కొనసాగుతుందని తెలిపారు. ఈ వేడుకలను పి.వి.ప్రభాకర్ రావు, పి.వి.రాఘవేంద్ర కాశ్యప్ ప్రారంభిస్తారని తెలిపారు. గతంలో ఈ రథాన్ని మూడంతస్తులో తయారు చేయగా విద్యుత్ తీగల వలన ఒకే అంతస్తుకు కుదించామని అన్నారు. ఈ రథం కొత్తకొండకు బయలుదేరే వరకు పొరుగు గ్రామాలకు చెందిన బండ్లు వేచివుండేవి. కాలానుగుణంగా వివిధ రకాల ప్రయాణ సాధనాలు అందుబాటులోకి రావడంతో కొంత మార్పు జరిగిందని అన్నారు. ముఖ్యంగా వీరభద్రుడు యిష్టంగా భావించే బియ్యం, బెల్లం, గుమ్మడి కాయలను కానుకలుగా ప్రజలు అందజేస్తారని అన్నారు. రథోత్సవం నిర్వహణ, తయారీ ఏర్పాట్లను గ్రామానికి చెందిన సర్పంచ్ రజిత, ఉపసర్పంచ్ రాజు, సతీష్ రెడ్డి, శ్రీరామోజు మొండయ్య, తిరుపతి రెడ్డి, వెంకటరెడ్డి, రమేశ్, కాల్వ మల్లయ్య, బత్తిని మొండయ్య, ఆవుల రాజయ్య, పి.వి.మ్యూజియం ఇన్చార్జ్ లక్ష్మీకాంతరావు, మారెం సతీష్ తదితరులు పర్యవేక్షిస్తున్నారు.

# రైతుబంధు సంబరాలలో పాల్గొన్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే



**స్టేషన్ ఘనుపూర్ జనవరి 14 (ప్రజామంటలు):** స్టేషన్ ఘనుపూర్ నియోజకవర్గ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ నందు మార్కెట్ చైర్మన్ గుజ్జరీ రాజు అధ్యక్షతన నిర్వహించిన నియోజకవర్గ స్థాయి రైతు బంధు వారోత్సవాల రైతు బంధు సంబురాలు) కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర రైతుబంధు చైర్మన్ ఎమ్మెల్సీ పల్ల రాజేశ్వర్ రెడ్డి మరియు ఎమ్మెల్యే డా. తాటికొండ రాజయ్యతో కలిసి జనగామ జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి మార్కెట్ యార్డు నందు ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని రైతుబంధు వారోత్సవాలు-రైతుబంధు సంబు రాలు కార్యక్రమాన్ని ఉద్యేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.... స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నడు ఆలోచించని స్థాయిలో మన ముఖ్యమంత్రి కేసిఆర్ తీసుకున్న గొప్ప పథకం రైతుబంధు అన్ని దేశంలోనే ఎక్కడలేని విధంగా వ్యవసాయానికి పెట్టుబడిగా సంవత్సరానికి ఎకరానికి 10 వేల రూపాయల చొప్పున ఇస్తూ రైతు చనిపోతే రైతు బీమా ద్వారా ఐదు లక్షల రూపాయలు ఇస్తూ ఆ రైతు కుటుంబాన్ని ఆదుకుంటూ వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇస్తున్న ఘనత మన ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. వ్యవసాయ సంస్కరణలు, వ్యవసాయదారులకు పెద్ద కమతాలు ఏర్పాటు, రైతులకు పెట్టుబడి సాయం, వ్యవసా యానికి నీటిపారుదల సౌకర్యం కల్పించడం, నాణ్యమైన విత్తనాలు ఎరువులు ఇవ్వడం లాంటి కార్యక్రమాలను వ్యవసాయ రంగంలో రైతుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో చేయా ల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ఠం ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుబంధు పథకాన్ని ఐక్యరాజ్య సమితి సైతం ప్రశం సించిన విషయాన్ని మనం మర్చిపోకూడదని చైర్మన్ తెలిపారు. ఈ యాసంగి సీజన్ లో 66



లక్షల మంది రైతులకు 7500 కోట్లు మంజూరు చేసి ఈ నెల 10 వ తారీఖు వరకు రైతుల ఖాతాలో పూర్తిగా రైతుల ఖాతాలో రైతుబంధు డబ్బులు జమ అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండ లాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు, మండల రైతు బంధుసమితి కన్వీనర్స్, ముఖ్య నాయకులు, సర్పంచులు, ఎంపిటీసీలు, గ్రామ రైతు కోఆర్డినేటర్స్, ప్రజాప్రతినిధులు, సంబం ధిత శాఖల అధికారులు, మహిళలు మరియు పార్టీ శ్రేణులు మరియు వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల సెలవుల పుకార్లను వ్యతిరేకిస్తున్నాం

### - ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు శేఖర్ రావు

**కరీంనగర్ జనవరి 14 (ప్రజామంటలు):** ప్రపంచవ్యాప్తంగా కరోనా డెల్టా వేరియంట్ తరువాత ఒమిక్రాన్ పేరుతో మూడవ వేవ్ మొదలైందని, అపార నష్టం కలగనున్నదని తెలుపుతూ, దీని వలన పాఠశాలలు సెలవులను పొడిగించారని, మూతపడనున్నదని పుకార్లను వివిధ మాద్యమాల ద్వారా, ప్రత్యేకంగా సోషల్ మీడియా ద్వారా షికార్లు చేయిస్తూ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను, రాష్ట్ర విద్యా వ్యవస్థతో అనుసంధానమై ఉన్న ప్రతి ఒక్కరిని భయభ్రాంతులకు గురిచేస్తూ వారి వ్యాపార అభివృద్ధి లక్ష్యంగా ఇటువంటి చర్యలకు పాల్పడుతున్న కొన్ని వైద్య, విద్యా వ్యాపార సంస్థలపై ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు మండిపడ్డారు. నేడు కరీంనగర్ లో ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాదుల మధుసూదన్, రాష్ట్ర కోశాధికారి ఐ వి రమణ రావులతో కలిసి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ, సుమారుగా రెండు సంవత్సరాలు రాష్ట్ర విద్యార్థులందరూ విద్యకు దూరమై అపారమైన విద్యా నష్టాన్ని మూటకట్టుకున్నారని, ఇందుమూలంగా రాష్ట్ర విద్యాభివృద్ధి రెండు దశాబ్దాల వెనుకబడిపోయినట్లుగా అయ్యిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలు పునః ప్రారంభమై ఇప్పుడిప్పుడే గాడిలో పడుతున్న సమయంలో కొందరు స్వార్ధపరులు పాఠశాలలు తిరిగి మూతపడనున్నాయి అని చేస్తున్న దుష్ప్రచారాల వలన విద్యార్థులు, తల్లిదండ్రులు అయోమయానికి గురి అవుతున్నారని, ఉపాధ్యాయ లోకాన్ని తీవ్ర నిరాశా



నిస్పృహలలోకి నెడుతున్నదని శేఖర్ రావు అన్నారు. సమాజంలో మరే ఇతర రంగం మూతపడినా కేవలం వ్యాపార మరియు ఆర్థిక నష్టం మాత్రమే జరుగుతుందని, కానీ విద్యారంగంలో జరిగే నష్టం అనతికాలంలోనే రాబోయే తరాలపై, భావిభారత పౌరులపై , తెలంగాణ రాష్ట్రంతో పాటు భారతదేశ అభివృద్ధి పై కూడా దుష్ప్రభావాన్ని చూపిస్తుంది అని ఆయన అన్నారు. తల్లి ఒడినే మొదటి పాఠశాలగా తమ విద్యాభ్యాసాన్ని ప్రారంభించిన చిన్నారులు బుడి బుడి నడకలతో బడికి వచ్చి అపారమైన జ్ఞాన సముపార్జన లతో వెలకట్టలేని విలువలను నేర్చి తమ బాధ్యతలను నెరవేర్చి కుటుంబాలకు రాష్ట్రానికి తలమానికంగా నిలుస్తున్నారని, విద్య అనేది నేర్చుకునేదే కానీ దోచుకునే ఆస్తి కాదు అని శేఖర్ రావు అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు ట్రస్మా సంఘం తరపున విజ్ఞప్తి చేస్తూ పాఠశాలలు మూతపడనున్నాయి అని భయాందోళనలు చెందుతున్న వారందరికీ ధైర్యాన్ని కల్పించాలని, ఎట్టి పరిస్థితుల్లో విద్యార్థులకు ఇకపై విద్యా నష్టాన్ని జరగకుండా చూస్తామని, పాఠశాలల మూసివేత నిర్ణయం అనివార్యమైతే తప్పచేయమని ఒక ప్రకటన ద్వారా హామీ ఇవ్వాలని ఆయన ముఖ్యమంత్రి ని కోరారు. ఒకవేళ ఓమిక్రాన్ వలన వ్యతిరేకమైన పరిస్థితులు వస్తే మూసివేసేటప్పుడు పాఠశాలల మూసివేత నిర్ణయం చివరి స్థానంలో, సాధారణ పరిస్థితులు నెలకొన్నప్పుడు పాఠశాలలు తెరిచే నిర్ణయం మొదటి స్థానంలో ఉండేటట్లుగా చూడాలని ఆయన ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. ఇదే సమయంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దని పూర్తి స్థాయి సన్నద్ధతతో కోవిడ్ నియమాలను పాటిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకొని పాఠశాలలు నిర్వహించడానికి కట్టుబడి ఉన్నామని, విద్యార్థుల క్షేమమే తమ క్షేమంగా భావించి విద్యార్థులకు విద్యా నష్టం జరగకుండా చూసే బాధ్యత ట్రస్మాపై వున్నదని తెలియజేస్తూ ఇప్పటివరకు పాఠశాల స్థాయిలో కోవిడ్ కేసులు నమోదైన దాఖలాలు లేవని, పిల్లలపై దీని దుష్ప్రభావాలు లేవని అని, వ్యాక్సినేషన్ ప్రక్రియ విజయవంతంగా సాగుతున్న ఈ తరుణంలో ఒమిక్రన్ పై భయాందోళనలు చెందవద్దని ఆయన తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు.

# సొంత వాళ్ళే...భారమనుకున్నారు..

### ఇంటి నుంచి తీసుకొచ్చి గాంధీలో వదిలారు

### స్పందించిన స్కై ఫౌండేషన్ నిర్వహకులు

### ఓల్డ్ ఏజ్ హోమ్లో అడ్మిట్

**సికింద్రాబాద్ జనవరి 14 ( ప్రజామంటలు):** కలికాలమిది..ఏడు పదుల వయసులో తోడుగా ఉండాల్సిన కుటుంబ సభ్యులే భారమనుకున్నారు...ఇంటి నుంచి తీసుకొచ్చి గాంధీ ఆసుపత్రిలో వదిలి వెళ్ళారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం..నాగోల్ కు చెందిన వెంకటరావు (70) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. భార్య, పిల్లలు ఉన్నారా...లేరా..అన్నది వెంకటరావు స్పష్టంగా చెప్పలేకపోతున్నాడు. నాగోల్‌లోని సోదరుడి దగ్గరే ఉంటున్నాను అని, గత వారం రోజుల క్రితం తనను సోదరుడు తీసుకొచ్చి గాంధీ ఆసుపత్రిలో వదిలి వెళ్ళినట్లు బాధితుడు ఆవేదనతో చెప్పాడు. వారం నుంచి ఆహారం దొరక్క కష్టాలు పడుతుండగా, గాంధీ పోలీస్ ఔట్ పోస్టులో డ్యూటీ చేస్తున్న కానిస్టేబుల్ రమేశ్ బాబు గమనించి రెండు రోజులుగా ఫుడ్డును అందించారు. ఈ విషయాన్ని రమేశ్బాబు మీడియాకు చెప్పడంతో విషయం తెలుసుకొని స్పందించిన పద్మారావునగర్ లోని స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ వై.సంజీవ్ కుమార్ శుక్రవారం సాయంత్రం గాంధీ ఆసుపత్రికి వెళ్ళి వృద్దుడు వెంకటరావుకు ఆహారాన్ని తినిపించి,



బాధితుడిని వ్యాన్లో ఎక్కించి, ఆశ్రమానికి తీసుకెళ్తున్న ఫౌండేషన్ నిర్వహకులు

అక్కడి నుంచి తన వ్యాన్లో అతడిని తీసుకొని చిలకలగూడ పోలీస్ స్టేషన్ కు వెళ్ళి, విషయం పోలీసులకు వివరించారు. వారు ఇచ్చిన అనుమతి పత్రంతో చెంగిచెర్ల లోని ఓల్డ్ ఏజ్ హోమ్కు వెళ్ళి, అక్కడి నిర్వాహకులతో మాట్లాడి, వెంకటరావును ఆశ్రమంలో చేర్పించారు. తనకు నీడను కల్పించేందుకు సమయం వెచ్చించి, మానవతా ధృక్పంతో సాయం చేసిన కానిస్టేబుల్ రమేశ్బాబు, స్కై ఫౌండేషన్ ఆర్గనైజర్స్ సంజీవ్కుమార్, పావని, మీడియాకు , వృద్ధ ఆశ్రమానికి వృద్దుడు వెంకటరావు చెమ్మగిల్లిన కళ్ళతో కృతజ్ఞతలు తెలిపారు.



చెంగిచెర్ల లోని భారత్ సేవా సొసైటీ ( అమ్మ సేవ ఆశ్రమం)కి వృద్ధుడిని అప్ప చెపుతున్న స్కై పౌండేషన్ నిర్వాహకులు

# ఉత్తరాయణ పుణ్యకాలానికి సంకేతం !

క్రాంతి అనే మాటకు సంక్రమించడం అని అర్థముంది. సూర్యగమనాన్ని బట్టి వచ్చేదే మకర సంక్రాంతి. చల్లని చలుగాలుల నుంచి నులివెచ్చని వేడి అందించే సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించడం..ఉత్తరాయణ పుణ్యకాలం ఆగమించడం సంక్రాంతి ప్రత్యేకత. లిప్త పాటు కాలంలో మకర రాశిలోకి ప్రవేశించే సూర్యభగవానుడు ఉత్తరాయణ మహాపుణ్య కాలానికి నాంది పలుకుతాడు. తృటిలో వందో వంతు కాలంలో సూర్యుడొక రాశి నుంచి మరో రాశిలోకి ప్రవేశిస్తాడు. ఆ సమయాన్ని పుణ్యకాలంగా పరిగణిస్తారు. అత్యంత సూక్ష్మంగా ఉండే ఈ కాలాన్ని కనిపెట్టడం దాదాపు అసాధ్యం. అందువల్లే సంక్రమణానికి ముందు పదహారు, తరువాత పదహారు ఘడియలు పుణ్యకాలంగా పరిగణిస్తారు. ఈ ఘడియల్లోనే సంక్రాంతి సంబరాలను చేసుకోవడం ఆనవాయితీ గా వస్తోంది. సూర్య గమనాన్ని ఆధారంగా చేసుకుని అనుసరించే కాలగణన పద్ధతే 'సౌరమానం'. సూర్యగమనం మూడు విధాలు. అవి మంద, శీఘ్ర, సమగతులు. ఉత్తరాయణంలో సూర్యుడు ఆరోహణ క్రమంలో ఉంటాడు కాబట్టి గతి మాంద్యం పొందుతాడు. అంటే నిదానంగా కదులుతాడన్న మాట. వృషభం మొదలుకుని కన్యా రాశి వరకు గల ఐదు రాశులలో సంచరిస్తున్నప్పుడు పగటి సమయం ఎక్కువగా, రాత్రి సమయం తక్కువగా ఉంటుంది. దక్షిణాయనంలో సూర్యుడు అవరోహణ క్రమంలో ఉంటాడు కాబట్టి గమనం వేగంగా సాగుతుంది. దీనివల్ల వృశ్చికం నుంచి మీనం వరకు గల 5 రాశుల్లో సూర్యుడు సంచరిస్తున్నప్పుడు పగటి పూటల నిడివి తగ్గుతుంది. రాత్రుళ్లు దీర్ఘంగా ఉంటాయి. ఇలా కదిలే క్రమంలో సూర్యుడు ఒక రాశి నుంచి మరో రాశిలోకి ప్రవేశించడాన్ని సంక్రమణం అంటారు. ఓ రకంగా చెప్పాలంటే రైతులను స్మరించుకుని, పాడి పశవులను లాలించేదే ఈ పండగ ప్రత్యేకత. సూర్యుడు ఆరోగ్య ప్రదాత కనుక ఆయన కోసం ప్రపంచ మంతా ఎదురుచూస్తున్న వేళ సంక్రమణం ఓ గొప్ప వరం. సృష్టిలోని పంచభూతాలను మనం ఆరాధిస్తాం. ఇదంతా ప్రకృతికి సంబం ధించిన ఆరాధన. చెట్లు, పర్వతాలు, పంచభూతాలు ఒకటేమిటి అన్ని వస్తు పదార్థాలను మానవుడు వినియో గించుకుంటున్నాడు. అందుకే వీటికి కృతజ్ఞతగా ఆరాధన చేయడం మానవ ధర్మం. సృష్టిలో ఉన్న ధర్మాన్ని అవగాహన చేసుకుంటే మనలో వివేకం కలుగుతుంది. సృష్టిలో ఉన్న వివేకం మనిషిలోనూ ఉంది. ఈ రెంటికి సంబంధం తెగిపోతే మానవుడు గతి తప్పుతాడు. ఖగోళశాస్త్రం ప్రకారం ఒక్కోనెల ఒక్కో రాశిలోకి సూర్యుడు సంక్రమిస్తాడు. ఇలా ప్రతి నెలా మనకు సంక్రాంతి వస్తూనే ఉంటుంది. ఇలా ఏడాదిలో వచ్చే పన్నెండింటిలోనూ ముఖ్యమైంది మకరరాశిలో సూర్యుడు సంక్రమించే సమయం. అదే మకర సంక్రాంతి. మన పంటలు ఇంటికి వచ్చే వేళ... ముంగిళ్లలో పాడి పొంగి పొరలే వేళ... గంగిరెద్దులు, జానపదులు ఆడిపాడే వేళ... పండగ తియ్యతియ్యగా చేసుకునేందుకు ప్రజలు సిద్ధమవుతారు. ముఖ్యంగా మన పల్లెల్లో నెలకొనే పండగ వాతావరణం కమనీయం. ఈ వేడుకలకంతటికీ మూలకారణం సూర్య భగవానుడే. కాబట్టి ఇది సూర్యదేవుడి పరంగా జరిగే పెద్ద పండగగా భావిస్తారు. భిన్న జాతులకు, మతాలకు, విభిన్నమైన దేవుళ్లు ఉండవచ్చు. కానీ అందరికీ ప్రత్యక్ష దైవం సూర్యుడు. సూర్య గమనం భూమధ్య రేఖకు ఉత్తరంగా ఆరు నెలలు, దక్షిణంగా ఆరు నెలలు అక్షాంశాలను బట్టి మారుతూ ఉంటుంది. కర్కాటక రేఖ మన దేశంలోని వింధ్య పర్వతాల మీదుగా వెళుతుంది. కర్కాటక సంక్రమణంతో దక్షిణాయనం ప్రారంభమ వుతుంది. ఈ కాలం పిత్రు దేవతలకు ప్రీతికరమైంది. సూర్యుడు భూమధ్య రేఖకు ఉత్తర అక్షాంశంలో సంచరించే



ఆరు నెలలు ఉత్తరాయణం. ఇది దేవతలకు అత్యంత ఇష్టమైన కాలమని చెబుతారు. ఆధ్యాత్మికంగా, జ్యోతిష శాస్త్ర రీత్యా ఇది అద్భుతమైన రోజు. అందుకే స్వచ్ఛంద మరణాన్ని వరంగా పొందిన భీష్ముడు మహాభారత యుద్ధంలో క్షతగాత్రుడై ఉత్తరాయణ పుణ్యకాలం కోసం అంపశయ్యపై ఎదురు చూస్తూ మాఘ శుద్ధ అష్టమి రోజు తనువు చాలించాడు. సంక్రాంతి కూడా ప్రకృతి ఆరాధనకు సంబంధించినదిగా, పశువులను పూజించేదిగా గుర్తించాలి. ఈ ప్రకృతిలో ఉన్న ప్రతి వస్తువుని మానవుడు వినియోగించు కుంటున్నాడు. భారత, భాగవతాది గ్రంథాలన్నీ మనిషికి ప్రకృతిధర్మం నేర్పడానికే రూపొందాయి. క్రతువులు, వ్రతాలు పూజలు ఏదైనా మనిషికి బుద్ధి సమకూర్చేవే. శిక్షణ, రక్షణ, పోషణ, క్రమశిక్షణ ఈ నాలుగు సమాజానికి నాలుగు అంగాలు. భూమి నుంచి సారాన్ని, ప్రాణశక్తిని వెలికి తీసి దానిని పంటగా పండించి, ఆ పంటను మన అందరికీ చేర్చి ఆహారంగా అందించి, మనిషి, జంతుజీవాల ప్రాణశక్తిని పెంపొందించి, శక్తిమంతులను చేస్తున్నది రైతు. కర్షక బాంధవుడు, శ్రమజీవి, రైతు వారిద్దరి వలన మన జీవితం సాగుతోంది. ఈ విషయాన్ని గమనించిన నాడు సమాజం సుఖంగా ఉంటుంది. అందుకే పండగలప్పుడు వీటి విశిష్టతలను తెలియచేసుకుంటాం. దేవతలకు మకర సంక్రమణంతో రోజు ప్రారంభ మవుతుందని చెబుతారు. బ్రహ్మాండంలో ఏదైతే ఉందో అండాండంలో కూడా అదే ఉంది. రెంటికి మధ్య సంబంధం తెగిపోతే మానవుడు గతి తప్పుతాడు. పరమాత్మ సర్వాంతర్యామి అన్న సంగతి గుర్తించి పూజలు చేయడం వలన సఫలం అవుతాం.

ఆధ్యాత్మికత అంటే నోములు, వ్రతాలు, పూజలు మాత్రమే కాదు భాగవతంలో చెప్పినట్టు భగవంతుడు తర్వాత రైతు, కర్షకుడు, శ్రామికుడు వీరే దేవుళ్లు. ఇదంతా ప్రకృతిలో భాగగంఅ గుర్తించి ఆచరించడమే ముఖ్యం. కాలచక్రంగా ఉన్న సూర్యుడి గమనంతో ముందుకు సాగడం ముఖ్యం. అందుకే మకర సంక్రాంతినాడు చేసే దాన, జప, తర్పణాల వల్ల మంచి ఫలితాలు ఉంటాయని భావిస్తారు. సూర్యుడు ప్రాతఃకాలానికి చైతన్యం కలిగిస్తున్నాడు. మానవజాతికి, పశుపక్ష్యాదులకు, చెట్లకు అమృతత్వాన్నిచ్చే జీవన దాత. కిరణ జన్య సంయోగ క్రియ ద్వారా వృక్షాల పెరుగుదలకు, జీవకణాల వృద్ధికి కారణమవుతున్న ఆయనను సృష్టి కార్యక్రమ నిర్మాత అనవచ్చు.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్.

# ఆప్యాయతలు

అపుడే సూర్యుడు పడమటి వైపు చేరిపోవటానికి సిద్ధమవుతున్నాడు.

పక్షులు గూటికి చేరుకుంటున్నాయి .. ఆఫీస్ నుంచి, స్కూల్ నుండి ఇంటికి వెళ్ళేవారి వెహికల్స్ తో రోడ్లన్నీ ట్రాఫిక్ తో నిండిపోయాయి.

ఆ సంధ్యా సమయం లో ఇంట్లో ఉన్న పెద్ద వాళ్ళు కూడా ఇంటినుంచి బయటకు వచ్చే సమయం. కొంతమంది పిల్లలను తీసుకుని వచ్చే తల్లిదండ్రులు కలిసి..

ఆ నగరం మధ్యలో ఉన్న పార్క్ కు చేరుకుంటారు.

ఆ గార్డెన్ లో పిల్లలు ఆడుకోవడానికి.. ఆటలకు సంబంధించిన ఉయ్యాల,జారుడు బల్లలు ఇంకా ఎన్నో రకాల ఆటవస్తువులు ఉన్నాయి.

ప్రతిరోజూ సాయంత్రం అయ్యేసరికి పిల్లలు, పెద్దలతో ఆ పార్క్ కళకళ లాడుతూ ఉంటుంది. ఎగురుతూ, పరిగెత్తుతూ , ఒకరికొకరు పోటీ పడుతూ ఆడుకునే పిల్లలను చూసి..



మురిసిపోతూ ఉంటారు వయోవృద్ధులు.

ముఖ్యంగా ఇక్కడ శని, ఆదివారాలు, పండుగ శెలవులు,వేసవి సెలవుల్లో మరీ సందడిగా ఉంటుంది. ఆ పసివారు ఆడుతూ, పాడుతూ, గెంతుతూ ,తుళ్ళుతూ నవ్వుతూ ఉంటే వారితో పాటు.. తాను కూడా అటునుంచి ఇటు, ఇటు నుంచి అటు గంతులేస్తూ... వారితో సంతోషంగా గడిపేది.

అక్కడికి వచ్చే వారిలో రవి అనే పిల్లాడు ప్రతీరోజూ.. ఆ ఉడుతను గమనించే వాడు .తాను తెచ్చుకొన్న బిస్కెట్లు ఉడుతకు పెట్టేవాడు. ఆ ఉడుత ఆనందంగా తోక ఊపుకుంటూ వెళ్ళి పోయేది.

లిలిలిలి

వారం రోజుల నుంచి వర్షాలు కురవడంతో ఆ పార్క్ వైపు ఎవరూ రావటం లేదు.ఒక వైపు వాన పడుతున్నా ఆకుల చాటు నుండి పార్క్ లోకి ఎవరైనా వచ్చారేమోనని గమనిస్తూనే ఉంది ఉడుత.

ఎవ్వరూ అటువైపుగా రాక పోవడంతో బిక్క మొహం వేసుకుని చెట్టు తొర్రలోకి వెళ్ళిపోయింది ఉడుత.

ఆ రోజు సాయంత్రం రవి ఒక్కడే పార్క్ కి వచ్చాడు. అయితే అక్కడ ఉన్న ఆట వస్తువులతో ఆడుకోకుండా ..ఒక బెంచీ మీద కూర్చున్నాడు.

అప్పుడే బయటికి వచ్చిన ఉడుత . రవిని చూడగానే గబగబా చెట్టు మీద నుంచి కిందకు దూకి.. బెంచీ మీదకు వచ్చి ... రవిని చూస్తూ.. కిచకిచమని శబ్దం చేసింది సంతోషంగా.

రవి తల ఎత్తి ఉడుత వైపు చూసి, " ఉడుతమ్మా.! ఎలా ఉన్నావు "? అడిగాడు రవి.

" నా సంగతి సరే.. నువ్వు ఎలా ఉన్నావు? ఏదో దిగులుగా ఉన్నట్లు తెలుస్తోంది..మిగతా పిల్లలంతా ఏరీ?" అడిగింది ఉడుత.

ఇపుడు పరీక్షలు కదా.. చదువు కుంటున్నారు. అందుకే ఎవరూ రాలేదు."

అని చెప్పాడు రవి.

" మరి.. నువ్వు పరీక్షలు రాయటం లేదా" అడిగింది ఆసక్తి గా ఉడుత.

" నాకు కూడా ఉన్నాయి.కానీ చదవాలనిపించలేదు.అమ్మనాన్నలపై, తాతయ్య, నానమ్మ లోనై దిగులు.నా సంగతి సరే.నువు ఎప్పుడూ ఒక్కదానివే కనిపిస్తావు.నీ వారు ఎవరూ లేరా "? అడిగాడు రవి.

" అమ్మ నాన్న ఉన్నారు. పెద్దవాళ్లై పోయారు. ఆహారానికి ఎక్కడా తిరుగలేరు.అందుకే సాయంత్రం పూట అందరూ ఇక్కడికి రాగానే ...వచ్చిన వారంతా తినగా పారేసిన తినుబండా రాలన్నీ తీసుకుని... మా అమ్మ నాన్న కు పెడతాను.నన్ను చిన్నప్పుడు ఎంతో ప్రేమగా చూసుకుని.. నన్ను కష్టపడి పెంచిన తల్లిదండ్రులు ను నేను కూడా చూసుకోవాల్సిన బాధ్యత నా మీద ఉంది.

అందుకే ఆహారం కోసం అటూ ఇటూ తిరుగుతున్న. నువ్వు ఇచ్చిన బిస్కెట్లు కూడా పెట్టేదాన్ని." చెప్పింది ఉడుత. " నువ్వు ఎంత మంచిదానివి ఉడుతమ్మా.. నీకున్న మంచితనం , ప్రేమ మా మనుషుల్లో ఉంటే బాగుండేది. మా అమ్మ నాన్న.. మా తాతయ్య ను, నానమ్మ ను వృద్ధులు ఉండే ఆశ్రమం లో వదిలి పెట్టి వచ్చారు.నేను స్కూల్ నుండి ఇంటికి రాగానే నానమ్మ నాకు స్నానం చేయించి, తినటానికి పెట్టి కథలు, కబుర్లు చెప్పేది. నాకు ఇష్టమైన స్వీట్లు చేసి పెట్టేది. తాతయ్య నిన్ను ఇలా పార్క్ కి తీసుకొని వచ్చి ఆడించే వాడు.

ఇప్పుడు నేను ఇంటికి వెళ్ళగానే .. అమ్మ నాన్న కోసం వెయిట్ చేయాలి.

ఒక్కసారి వాళ్ళు ఆఫీసు నుండి ఇంటికి వచ్చేసరికి నేను నిద్ర పోతాను. అమ్మ నాన్న తో హ్యాపీగా గడపాలని, అమ్మ చేత ముద్దలు పెట్టించుకోవాలని , నాన్న తో అలా షికార్లు తిరగాలని ఎన్నో కోరికలు. కానీ.. నేను పెద్దయ్యాక.. అమ్మ ను, నాన్న ను .ఎక్కడికీ పంపించను.నా దగ్గరే ఉంచుకుంటాను. జాగ్రత్తగా చూసుకుంటాను." చెప్పాడు రవి

" నువ్వు కూడా మంచివాడివే , తల్లిదండ్రులను ఆప్యాయంగా చూసుకుంటావు, అలాగే చూసుకో.. దిగులు పడకు. నీకు బడి వదలగానే ఇక్కడికి రా.. మనం ఆడుకుందాం. " చెప్పింది ఉడుత.

"ఓ.. అలాగే నేస్తమా.. ఈరోజు నుంచి మనం స్నేహితులం " అంటూ తన దగ్గర ఉన్న బిస్కెట్ ప్యాకెట్ మొత్తం ఉడుతకు ఇచ్చాడు రవి.

ఉడుత పాకెట్ తీసుకుని ఆనందంగా చెట్టు మీద కి వెళ్ళింది. అమ్మ నాన్న ఎదురు చూస్తుంటారని.

ఉడుతకు కన్నవారి పట్ల ఉన్న ప్రేమను చూసాక.. బంధాలు.. బాధ్యతలు మనుషులకే కాదు ప్రతి జీవికి ఉంటుందని తెలిసింది రవికి.

ములుగు లక్ష్మీ మైథిలి
నెల్లూరు, 9440088482

# ఆధ్యాత్మికత జోడింపే.. పండగల పరమార్థం

## సంక్రాంతితో పల్లెల్లో కొత్త శోభ

విజయవాడ,జనవరి14 :

మన పండగల్లో ఎప్పుడూ ఒక పరమార్థం ఉంటుంది. సంక్రాంతి పండగ నెల రోజులూ తెలుగు పల్లె సీమల్లో సందడే సందడి. ధనుర్మాసం ప్రవేశించగానే సంక్రాంతి కోలాహలం మొదలవుతుంది. ముగ్గులు, గొబ్బెమ్మలు, పూల అలంకరణలతో ప్లలెల్లో ప్రకృతికి నిత్యారాధన చేస్తారు. మకర సంక్రమణం సమయంలో రథం ముగ్గులతో తీర్చిదిద్దడం పెద్దలకు పుణ్యలోకాల మార్గాలను సుగమం చేయడమేనని అంటారు. ఆ సమయంలో దానధర్మాలకు వెసులుబాటు ఉంటుంది. ఆ సమయంలో హరిదాసులు, గంగిరెద్దుల వారు, జంగమ దేవరలు... ఇలా ఎందరో జానపద కళాకారులు ఇంటి ముందుకే వస్తారు. మనమిచ్చే కానుకలు అందుకుంటారు. ఒకప్పుడు వస్తుమార్పిడికి సంక్రాంతి సమయం ఆలవాలంగా ఉండేది. కొత్త అల్లుళ్లు, బంధువుల రాక, పిండి వంటల తయారీ, పిల్లలకు భోగిపళ్ల అభిషేకాలు, పిడకలు దండకట్టడాలతో ప్రతి ఇంటా ఎంతో సందడి. నిజంగా ప్రతి గ్రామం ఈ పండగ రోజుల్లో ఓ సౌభాగ్య సీమగా మారుతుందనడంలో సందేహం లేదు.దేవీదేవతలను ఆరాధించి కృతజ్ఞతలు చెప్పుకోవడం, పితృదేవతలను స్మరించుకోవడం అటు భౌతికంగా, ఇటు ఆధ్యాత్మికంగా ఉన్నత భావాలకు నిదర్శనాలు. సంక్రాంతినాటికి అన్ని రకాల పంటలు పొలాల నుంచి ఇంటికి చేరతాయి.సూర్యుడు సకల దేవతల తేజస్సును, ఓజస్సును, శక్తిని, సామర్థ్యాన్ని, అంశను, అనుగ్రహాన్ని తనలో నిక్షిప్తం చేసుకున్నాడు. సర్వజీవులనూ అనుగ్రహించే ఆ దివ్యమూర్తి ఆరాధన అనాదిగా వస్తున్న సంప్రదాయం. అందుకే సంక్రాంతి ఓ పండగ కాదు, అదో సదాచారం.

ప్రత్యక్ష నారాయణుడికి జోతలర్పించడం తెలుగువారి సంస్కృతికి నిలువుటద్దం.రంగవల్లులు... భోగి మంటలు.. పిండివంటలు... డూడూ బసవన్నలు.. హరిదాసులు...సంప్రదాయ వస్త్రాలు..ఇల్లంతా బంధువులు... ఆనంద డోలికలు...మూడ్రోజుల తెలుగింటి పెద్దపండగ ఇవీ మన సంక్రాంతి పర్వదినం ప్రత్యేకతలు.

# పశువుల పండగ కనుమ

తెలుగు సంస్కృతీ సంప్రదాయాలను, ఆప్యాయత అనురాగాలను ... పల్లె సొగసులను అందంగా ఆవిష్కరించే పెద్ద పండుగలో, భోగి, సంక్రాంతి తరువాత రోజున 'కనుమ' పండుగ పలకరిస్తుంది. పల్లె జీవన విధానాన్ని.. పశువులతో.. పంటలతో అక్కడి వారికి గల అనుబంధాన్ని ఈ పండుగ అందంగా ఆవిష్కరిస్తుంది.

మనిషి ప్రకృతిని సరిగా వినియోగించు కాలేక, దూరమవుతున్నా, రైతులు ఏనాడు పశు సంపదను తమ నుంచి వేరుగా చూడలేదు. వాటిని కుటుంబంలో భాగస్వాములుగానే భావిస్తారు. పైగా అనాదిగా పశువులను రాముడు, శివుడు... లక్ష్మీ అని లేదా ఇతర ముద్దు పేర్లతో ఆప్యాయంగా పిలవడం అలవాటుగా చేసుకున్నారు. ఎద్దు, ఆవు, లేగ, దూడ అనకుండా, వాటిని పెంపుడు జంతువులుగా కాకుండా, తమ కుటుంబ సభ్యులుగా, భావించారు. పుట్టిన రోజుల, బారసాలల లాంటి పిల్లలకు ఇళ్ళల్లో జరిపే వివిధ సంప్రదాయ కార్యక్రమాల వలె తమతో కలిసిపోయి, సహాయకులుగా ఉన్న పశువులకు ప్రత్యేకంగా ఒక రోజు పండగ ఉండాలన్న ఆలోచనతో పూర్వీకులు ఏర్పాటు చేసిన పండుగే కనుమ.పంటలు పండింపచేసే భగవంతుడికి, పొలాన్ని దున్నే ఎద్దులకి కృతజ్ఞతలు తెలిపే పండుగగా దీనిని జరుపు కుంటారు. కనుమ సమయానికి పంట చేతికి వచ్చి, పశువులకు, రైతులకు... వ్యవసాయానికి కొంత విశ్రాంతిని ఏర్పరుచుకునే సమయం.

ఇంటిల్లి పాతీ ఆనందంగా ఉండే సందర్భం. ఇప్పుడు కాస్త విశ్రాంతి. పల్లెల్లో పశువులే గొప్ప సంపద, అవి ఆనందంగా ఉంటే రైతుకి ఉత్సాహం. వాటిని ప్రేమగా చూసుకొనే రోజుగా కనుమను భావిస్తారు. అందుకే పశువులకు కృతజ్ఞతగా జరుపుకునే పండుగగా కనుమను జరుపుకుంటారు. కనుమ రోజు పశువులను కడిగి వాటిని అలంకరిస్తారు. కొమ్ములకు రంగులు వేస్తారు. సాయం చేసే జీవులకు మన కుటుంబంలోనూ, మనసులోనూ స్థానం కల్పించాలని, వాటి పట్ల ప్రేమ, అనురాగం కలిగి ఉండాలన్న సందేశం ఇచ్చే పండుగ కనుమ.

వ్యవసాయ దారుడికి పశువులే ధనం. వాటి శ్రమ మూలంగా ఆ సంవత్సరం పంట చేతికి వచ్చిన సందర్భంగా కృతజ్ఞతా సూచకంగా వాటికి కొత్త బియ్యంతో పొంగలి వండిపెట్టే ఆచారం ఏర్పడింది. పాడి పంటలు అనే జంట పదాల్లో పాడి శబ్దం పూర్వ పదం. ఒక విధంగా పంట కంటే కూడా పాడి ప్రయోజనమ్మైన దన్నమాట.



కష్ట పడిన పండించిన ధాన్యం సమృద్ధిగా ఇంటికి చేరే సమయం, పశువులు విశ్రాంతిగా ఉండే సమయం కాబట్టి అందరూ ఈ పండుగను ఆనందోత్సాహాలతో జరుపు కుంటారు.

సంక్రాంతి తరువాత వచ్చే రోజున కనుమ పండుగ అని చేస్తారు. ఇది వ్యవసాయదారుల పండుగ. వ్యవసాయ దారులే కాకుండా పశువుల పండుగగా కూడా చేస్తారు. ఈనాడు గోవులకు పూజ చేయడం ఆచారంగా వస్తూ ఉంది. పాడిని ప్రసాదించిన గోమాతను, పంటకు సాయంగా నిలిచిన బసవన్నను ఈ రోజున రైతులు పూజిస్తారు. కనుమ రోజున ఆవులు, దూడలు, ఎద్దుల్ని శుభ్రంగా కడిగి కొమ్ములకు ముఖానికి పసుపు పూసి కుంకుమ పెడతారు. కొమ్ములకు అలంకరిస్తారు. వీటిని వీధుల వెంట తిప్పుతూ ఉంటారు.

కనుమ రోజు తప్పకుండా మినుములు తినాలి. మినుములు చాలా శక్తివంతమైన ఆహారం. అందుకే తెలుగునాట గారెలు, వడలు తినే సంప్రదాయం ఉంది. కొన్ని ప్రాంతాల్లో 'కనుమ' నాడు 'మినుములు' తప్పక తినాలనే ఆచారం ఉంది. అందుకే 'మినప గారెలు' చేసుకొని తింటారు.

పుట్టింటికి వచ్చిన ఆడపిల్లలు, అత్తింటికి వెళ్ళిన అల్లుళ్ళు కూడా కనుమ రోజు తిరుగు ప్రయాణం చేయరు. కనుమ రోజు కాకి కూడ కదలదని సామెత.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# ఉత్తరాయణం దేవతలకు పగలు

## దక్షిణాయం రాత్రిగా గుర్తింపు

తిరుమల,జనవరి14 : మరక సంక్రమణం నుండి అంటే సంక్రంతి నుంచి ఉత్తరాయణం మొదలవుతుంది. ఉత్తరాయణ పుణ్యకాలం అని




పురాణప్రశస్తి. ఉత్తరాయణం దేవతలకు పగలుగా.. దక్షిణాయనం రాత్రిగా భావిస్తారు. ఉత్తరాయణంలో లయ కారకుడైన పరమశివుడు మేలుకొని ఉంటాడు. అయితే, సూర్యుడు సంవత్సరంలో ఆరు నెలలు దక్షిణం వైపు, మరో ఆరు నెలలు ఉత్తరం వైపు పయనిస్తూ ఉంటాడు. సాధారణంగా ఉత్తరాయణం జనవరి 15 నుండి జూలై 17 వరకు వుంటుంది. ఒక రోజు అటూ ఇటూ కావచ్చు. దక్షిణాయణం జూలై 17 నుండి జనవరి 14 వరకు వుంటుంది. ఉత్తరాయణం పుణ్యకాలం అంటే దక్షిణాయణం పాపకాలం అని అర్థం చేసుకోకూడదు. దక్షిణాయణం కూడా పుణ్య కాలమే.. అయితే ఉత్తరాయణం విశిష్టత వేరు! అయనం అనగా పయనించడం అని అర్థం. ఉత్తర ఆయనం అంటే ఉత్తర వైపుకి పయనించడం అని అర్థం. సూర్యుడు భూమికి కొంత కాలం దక్షిణం వైపు పయనించడం తరువాత దక్షిణం వైపు నించి ఉత్తరం వైపుకి పయనించడం జరుగుతూ ఉంటుంది. సూర్యుడు పయనించే దిక్కుని బట్టి దక్షిణం వైపుకి పయనిస్తున్నపుడు దక్షిణాయణం అని ఉత్తరం వైపుకి పయనిస్తున్నప్పుడు ఉత్తరాయణం అని అంటారు. సూర్యుడు పయనించే దిక్కును బట్టి భూమిపై వాతావరణంలోమార్పులు సంభవిస్తుంటాయి. ఈ కాలంలో వాతావరణం ఆహ్లాదకరంగా వుండడం వలన పుణ్యక్షేత్రాలు, తీర్థ యాత్రలకు అనువుగా వుంటుంది.... మనం ఉత్తర దిక్కునూ, ఉత్తర భూములనూ పవిత్రంగా భావించడం వల్లనూ వేద జననం ఉత్తర భూముల్లో జరగడం వల్లనూ, హైందవ సంస్కృతి, జ్ఞాన విజ్ఞానం, భాష, నాగరికత ఉత్తరాది వైపు నుండి దక్షిణాది వైపుకు రావడం వల్లనూ, సమస్త భాషలకూ తల్లి అయిన సంస్కృతం ఉత్తరాది వైపున పుట్టడం వల్లనూ, సమస్త ఋషులకూ, దేవతలకూ, పండితులకూ ఉత్తర భూములే ఆవాస నివాస స్థానాలు కావటం వల్లనూ, ముఖ్యంగా, ప్రత్యక్ష నారాయణుడు సూర్య భగవానుడు ఉత్తరపథ చలనం చేయడం వల్లనూ, ఉత్తరాయణ కాలంను పుణ్య కాలంగా మన హిందువులు భావించారు. కురుక్షేత్ర యుద్ధంలో అంపశయ్య పై ఒరిగిన భీష్మ పితమహుల వారు ఉత్తరాయణ పుణ్య కాలం వచ్చిన తరువాతనే ప్రాణాలు వదిలారు.ఈ ఉత్తరాయణ కాలంలోనే చెట్లు కొత్త చిగుళ్ళు తొడిగి, పుష్పించి,కాయలు కాచి మధుర ఫలాలు అందిస్తాయి. స్త్రీ పురుషుల మధ్య పరస్పర ఆకర్షణ ఎక్కువగా ఏర్పడేది ఈ కాలం లోనే.... బహుశా ఇన్ని కారణాల వల్ల ఉత్తరాయణ కాలం పుణ్య కాలం అయింది. అంతే తప్ప దక్షిణాయం చెడ్డది కాదని గుర్తుంచుకోవాలి.

# తెలంగాణ సాహితి సౌరభం - కాలువ మల్లయ్య
## సాహితి సప్తతి తెలం'గానం'

**తెలంగాణ రచయితల్లో చెప్పుకోదగ్గ కథకుడు కాలువ మల్లయ్య సప్తతి సందర్భంగా, ఆయన సాహితి ప్రస్థానానికొక పరిచయమాలిక. నిండు నూరేళ్ళు తన రచనా వ్యాసక్తివ్యాసంగం మరింత ఉత్సాహంగా కొనసాగాలని ఆశిస్తూ, అభినందిస్తు, ఆయన సప్తతి సాహిత్య కార్యక్రమం, ఈనెల 16న కరీంనగర్ లో విజయవంతం కావాలని ఆశిస్తున్నాం.**

(నిన్నటి తరువాయి)

తెలంగాణ వస్తువును తీసుకొని, మీరు రాసిన తెలంగాణ అస్తిత్వ, ప్రత్యేక రాష్ట్ర, తెలంగాణ భాషకోసం

నేను చేస్తున్నది సాహితీ యజ్ఞం కాదు. తపస్సు. సాహితీ తపస్సు. యజ్ఞంలో అనేక బలులుంటాయి. సమిధలౌకరైతే యజ్ఞఫలాన్ననుభవించేది రాజులు, పాలకులు. తపస్సులో తాపసి చితికిపోతూ ఉంటాడు. చిక్కిపోతూ ఉంటాడు. ఫలితం తానే అనుభవిస్తాడు. అయితే నా తపస్సు బుద్ధుడి తపస్సులాంటిది. తపఃఫలం సమాజానికర్పితం.నాలోని కష్టసహిష్ణుత, నా జీవిత నేపథ్యం, అవమానాలు మనో నిబ్బరాన్ని, స్థిత ప్రజ్ఞత్వాన్ని నేర్పాయి. నేను ప్రతి రచననూ సామాన్య పాఠకుడు దృష్టికోణంలోంచి, ఆయా పాఠకులకు చేరడానికి మాత్రమే రాసాను. కాని విమర్శకుల కోసం కాదు. నాకు కథలు, నవలల పోటీల్లో అనేక బహుమతులొచ్చినా నేనెప్పుడూ పోటీకోసమని ప్రత్యేకంగా కథగాని, వ్యాసంగాని, నవలగాని రాయలేదు. నేను నిరంతరం రాస్తున్న క్రమంలో పోటీ ప్రకటన చూసినప్పుడు అప్పుడున్న రచననే పోటీకి పంపాను. అలాగే నేనే అవార్డు వెంటపడలేదు. ప్రయత్నించనూ లేదు. వస్తే కాదన్లేదు.,

ప్రశ్న : తెలంగాణ ఉద్యమంలో మీ ప్రత్యక్షపాత్ర ఏంటి?

జవాబు : తెలంగాణ ఉద్యమం ప్రారంభమయ్యే నాటికి రచయితగా మంచిపేరూ ఉంది. అప్పటికే ముప్పైఏళ్ళ రచనానుభవముంది. కుటుంబం వెళ్ళదీయడానికి 2003–2005 వరకు కేంద్ర సాహిత్య అకాడమీ ఫెలోషిప్ అవార్డుతో పనిచేసాను. ఆ సమయంలో తెలంగాణ కథపై విశేష పరిశోధన చేసాను. తొమ్మిది పదుల (వందేండ్ల) తెలంగాణ కథ అనే శీర్షికతో 650 పేజీల వ్యాసాలు రాసాను. అందులో కొంత భాగం పుస్తకంగా కూడా తెచ్చాను.

2005–2007 లో అధికార భాషా సంఘం సభ్యుడిగా ఉండి, తెలంగాణ భాషలో మీకిష్టమైన రీతిలో ఉత్తరాలు రాయమని ప్రజలకు బహిరంగ సభల్లో చెప్పాను. వాటిని స్వీకరించి తీరాలని అధికార్లకూ చెప్పాను.

ప్రశ్న : రాష్ట్రం ఏర్పడిన తర్వాత మీ తెలంగాణాన్ని వినిపించారా?

జవాబు : అనేక కారణాల వల్ల ముఖ్యంగా ఆర్థిక కారణాలు, కుటుంబ బాధ్యల వల్ల, నిరంతరం రాయడమే తప్ప



పుస్తకాలుగా వేసుకోవడం మరిచిపోయాను. తెలంగాణ వచ్చేదాకా పుస్తకాలు వేయనని పెద్దగా ఆసక్తి చూపలేదు. తెలంగాణ వచ్చింతర్వాత నా ఆర్థిక పరిస్థితేం బాగుపడలేదు. కాని చాలా ఆలస్యం జరిగిందని కొన్ని పుస్తకాలు వేస్తాను. మాదిగ విజయం, అస్పృశ్యకోయిల, మెతుకు పుస్తకం నవలలు, మీరాజ్యం మీరేలండి, నా తెలంగాణం, గబ్బిలం, జాషువా తాత్విక స్వప్నం, జాతీయ కవి జాషువా, తెలుగు అకామీలో పనిచేస్తూ చదవడం, సురవరం, కాళోజీలపై పుస్తకాలు తీసుకొచ్చాను. జీవన దృశ్యాలు విశ్వమానవ గీతాలు, తెలుకుంట నానీలు కవితా సంపుటాలు తెచ్చాను.

'తెలుకుంట నానీలు' తెలంగాణ గ్రామ సమగ్ర స్వరూప స్వభావాలను చిత్రించిన కవితా సంపుటి. వివిధ వృత్తులు, పనులు చేసేవారి ఔన్నత్యం, గ్రామాల సౌందర్యం, సృష్టికర్తల చిరునామా అయిన పల్లె జీవితాలను చిత్రించిన కవితా సంపుటి తెలుకుంట నానీలు, తెలంగాణ వచ్చిన తర్వాత జరిగిన తెలుగు ప్రపంచ సభల సందర్భంగా తెలంగాణ 'జీవద్భాష పలుకు' అనే వ్యాస సంపుటిని పుస్తకంగా వెలువరించాను.

మెతుకు పుస్తకం నవల గోదావరిఖని ప్రాంత కార్మిక పోరాటాలను, జీవన పరిస్థితిఅలను చిత్రించిన నవల. గ్రామాలు బతుకుపుస్తకాలుగా ఉంటే పరిశ్రమలున్న కార్మికవాడలు మెతుకు పుస్తకాలుగా ఉండాల్సిన అవసరాన్ని తెలిపేవి. ఈ సమయంలోనే తెలంగాణ గ్రామాల్లోని మాదిగల బతుకులను తెలిపే పుస్తకం రాసాను. అతిసామాన్య బతుకు బతుకుతూ ఊరి చివర గుడిసెలో ఉండే ఓ మాది క్రమక్రమంగా జీవితాన్ని గెలుచుకొని నగరం నడిబొడ్డులోకి చేరుకున్న క్రమాన్ని చిత్రించిన కథ. ఓ మాదిక విజయగాథగా ఈ పుస్తకం వచ్చింది.

తెలంగాణ ఏర్పడింతర్వాత మన తెలంగాణ ఆదివారం అనుబంధం హరివిల్లులో 'తెలంగాణ తాతలు చెప్పిన కథలు' పేరుతో 115 కతలు వచ్చాయి. అవి పుస్తకంగా రాబోతున్నాయి. తెలంగాణాలో తాతలు మనుమలు, మనుమరాళ్ళతో, పంచాయితీల్లో, స్నేహితులతో, మాట్లాడుకుంటూ చెప్పుకునే కథలే ఇవి. తెలంగాణాలో ఏ ఇంటిలోగిలికి వెళ్ళినా మనకు కథకులు కనబడతారు. కథలు వినబడతాయి. తలకు రుమాల్లు చుట్టుకొని, లాల్చిలేసుకొని, ఆపారం అంగీలు తొడుక్కొని చుట్టలు తాగుతూ చెప్పే అద్భుత కథలిందులో ఉన్నాయి. తెలంగాణ జీవద్భాషలో వచ్చిన ఈ కతలు తెలంగాణ సాహితి సంపదలు. తెలుగు కథ – తెంగాణ కథ పేరుతో వచ్చిన కథాసాహిత్యంపై నా వ్యాస సంపుటి పబ్లిక్ సర్వీస్ కమీషన్ పాఠ్యప్రణాళికలో ఉంది. అధికార భాషాసంఘం సభ్యుడిగా అప్పటి 23 జిల్లాలలో తిరిగి తెలుగు భాష, తెలంగాణ భాష, జీవద్భాషపై చేసిన ప్రసంగాల్లోనూ తెలంగాణతనముంది.

గుమ్మి లో ఉన్న 15 వేల పదాలతో పాటు మరో పదివేల పదాలు సేకరించాను. ఇంకా సేకరిస్తున్నాను. నాకు పేరు తెచ్చిన నా తల్లి తండ్రులు, నా తెలంగాణీయుల జీవద్భాష నిఘంటువు లక్ష పదాలతో తయారుచేయడం నా కర్తవ్యంగా భావిస్తున్నాను.

ప్రశ్న : మీ జీవితలక్ష్యం ఏంటి?

జవాబు : నా జీవిత లక్ష్యం దుఃఖనివారణోషధి గ్రంథమాల పూర్తి చేయడం. 'దుఃఖనివారణోషధి' గ్రంథం రాసి సమాజానికి అర్పించడం. బౌద్ధధర్మ వ్యాప్తికి నాకు తోచిన విధంగా సహకారమందించడం. రచయితగా నాకు చరిత్ర ఇచ్చిన అవకాశంతో్రాబుం ధ్మీఘ్నో శీ రాశీఘిబవ్ం కి నన్ను నేను అంకితం చేసుకోవడం. సాహిత్యంలో నోబుల్ బహుమతి పొందే స్థాయి రచనలు చేయడం.

# భారత్‌లో కరోనా థర్డ్‌వేవ్ కల్లోలం
## కొత్తగా 2,64,202 కరోనా పాజిటివ్ కేసులు
## పండగల వేళ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

న్యూఢిల్లీ,జనవరి14: భారత్‌లో కరోనా థర్డ్ వేవ్ కల్లోలం సృష్టిస్తోంది.. ఒమిక్రాన్ వేరియంట్‌గా పంజా విసురుతోంది.. దీంతో.. రోజువారి కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతూ పోతోంది. రోజుకో రికార్డుస్థాయిలోపాజిటివ్ కేసులు నమోదు అవుతూ కలవరపెడుతున్నాయి. కేంద్ర ఆరోగ్యశాఖ విడుదల చేసిన తాజా బులెటిన్ ప్రకారం.. గత 24 గంటల్లో దేశవ్యాప్తంగా కొత్తగా 2,64,202 కరోనా పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయి.. మరో 315 మరణాలు నమోదు, ఇక, దేశంలో ప్రస్తుతం యాక్టివ్ కేసుల సంఖ్య 12,72,073కు చేరింది.. భారత్‌లో రోజువారి కరోనా పాజిటివిటీ రేటు 14.78 శాతానికి చేరినట్టు కేంద్రం బులెటిన్‌లో పేర్కొంది.. కోవిడ్ బారినపడి ఇప్పటి వరకు మృతిచెందినవారి సంఖ్య 4,85,350కి చేరింది.. ఇక, కోవిడ్ నుంచి పూర్తిస్థాయిలో కోలుకున్నవారి గత 24 గంటల్లో 1,09,345గా ఉంది.. మరో వైపు, ఒమిక్రాన్ పాజిటివ్ కేసుల సంఖ్య 5,753కి పెరిగింది. దేశంలో కరోనా వ్యాప్తి ప్రమాదకరంగా మారింది. రోజువారి కేసుల సంఖ్య భారీగా పెరిగింది. కాగా దేశంలో రోజువారీ కరోనా పాజిటివిటీ రేటు 14.78 శాతానికి పెరిగినట్లు కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది. మరోవైపు దేశంలో ఒమిక్రాన్ కేసులు సంఖ్య కూడా రోజురోజుకు పెరిగిపోతుంది. మొత్తం ఒమిక్రాన్ కేసుల సంఖ్య 5,753కి చేరినట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. భారత్‌లో వ్యాక్సినేషన్ ప్రక్రియ కూడా శరవేగంగా కొనసాగుతోంది. బుధవారం ఒక్కరోజే 73,08,669 డోసులు అందించారు. ఫలితంగా ఇప్పటివరకు పంపిణీ చేసిన డోసుల సంఖ్య 1,55,39,81,819కు చేరింది. సంక్రాంతి పండుగ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. కరోనా వ్యాక్సిన్ రెండు డోసులు తీసుకున్నవారికి వైరస్ సోకినా పెద్దగా ఇబ్బంది లేనప్పటికీ,



దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారికి ప్రమాద తీవ్రత పొంచి ఉందని వైద్యులు సూచిస్తున్నారు. ప్రజలంతా మాస్కులు ధరించాలని, భౌతిక దూరం పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు.మరోసారి కరోనా మహమ్మారి విరుచుకుపడుతోంది. ప్రపంచదేశాల వెన్నులో వణుకుపుట్టిస్తోంది.. భారత్ సహా అనేక దేశాల్లో భారీ సంఖ్యలో కొత్త కేసులు వెలుగు చూస్తున్నాయి.. ప్రపంచవ్యాప్తంగా ఒకేరోజు 31 లక్షలకు పైగా కేసులు నమోదు అయ్యాయి.. తాజాగా గణాంఖాల ప్రకారం.. 24 గంటల వ్యవధిలో.. 31,86,254 కోవిడ్ పాజిటివ్ కేసులు నమోదు కాగా.. మరో 7,606 మంది కరోనా బాధితులు కన్నుమూశారు.. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఇప్పటి వరకు నమోదైన పాజిటివ్ కేసుల సంఖ్య 32 కోట్ల మార్క్‌ను కూడా క్రాస్ చేసింది.. భారత్ లాంటి దేశాల్లో కోవిడ్ కేసులు పెరిగితే.. అమెరికాలో మాత్రం స్వల్పంగా తగ్గాయి.. యూఎస్‌లో కొత్తగా 8,06,493 మందికి పాజిటివ్‌గా తేలితే.. మరో 1,969 మంది కోవిడ్‌తో మృతిచెందారు.. ఫ్రాన్స్?లో వైరస్ ఉధృతి అధికంగా ఉంది. అక్కడ కొత్తగా 3,05,322 కేసులు బయటపడ్డాయి. మరో 225మందిని కోవిడ్ మింగేసింది.. ఇటలీలో కొత్తగా 1,84,615 కేసులు వెలుగు చూడగా.. మరో 316 మంది మరణించారు.. అ÷–జ్గం÷ంటీనాలో కొత్తగా 1,28,402 మందికి వైరస్? సోకింది. మరో 138మంది చనిపోయారు. ఇక, జర్మనీ, బ్రెజిల్, భారత్‌లోనూ కరోనా కేసులు అధిక సంఖ్యలో నమోదవుతుకావడం ఆందోళనకు గురిచేస్తోంది.

# జంటనగరాల్లో భోగిమంటలు వేసిన ప్రజలు
## ఇళ్లముందు ముగ్గుల వేడుకలతో పల్లెక్రాంతి
## పోటీపడి ముగ్గులేసిన ఆడపడుచులు
## పొంగల్ ఉత్సవాల్లో పాల్గొన్న గవర్నర్ తమిళసై
## జిల్లాల్లో సైతం భోగిమంటలతో వేడుక చేసిన జనం



హైదరాబాద్,జనవరి14: గ్రామాలకు వెళ్లినవారు వెళ్లగా హైదరాబాద్‌లో ఉన్న వారు పండగ వేడుకల్లో పాల్గొనడంతో జంగనగరాల్లోనూ సంక్రాంతి సందడి కనిపించింది. భోగి మంటలకు పిడకలు, గొబ్బెమ్మలకు కూడా అంతారెడీమేడ్ వ్యవహారాలే నడిచాయి. హరిదాసుల పాటలు. గంగిరెద్దుల ఆటలు.. సంప్రదాయ వస్త్రధారణతో మెరిసిపోతున్న చిన్నారులతో సంక్రాంతి ముందుగానే వచ్చినట్టుంది. అపార్ట్‌మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీల్లో నివసించే వారు ఒక్కచోటకు చేరి రంగవల్లికలు తీర్చిదిద్దుతున్నారు. ఉదయమే పలుకాలనీల్లో భోగిపమంటలు వేశారు. రంగవల్లులు, గొబ్బెమ్మలు అందంగా దర్శనమిచ్చాయి. లోగిళ్ల ముందు ముత్యాల ముగ్గులు పలుకరించాయి.ఇప్పటికే చాలామంది నగరవాసులు సొంతూళ్లలో బంధువులతో కలిసి పండుగ చేసుకునేందుకు పల్లెబాట పట్టారు. ఇక్కడే ఉన్నవారు చుట్టుపక్కల కుటుంబాలతో కలిసి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొంటున్నారు. రెండు మూడు రోజులుగా ప్రతి ముంగిటా పండుగ వాతావరణం కనిపిస్తోంది. ముంగిళ్లలో తీర్చిదిద్దిన రంగవల్లికలు.. ముచ్చటగా కనిపించే గొబ్బెమ్మలతో చాలా ముందుగానే సంక్రాంతి వచ్చిందా అనిపించింది. సంక్రాంతి... పది రోజులు ముందుగానే.. పల్లెల్లో పండుగ మొదలవుతుంది. ఉదయం, సాయంత్రం.. ఇంటిముందు కళ్లాపి చల్లి... అందమైన ముగ్గులు వేస్తారు. ఆవుపేడతో గొబ్బెమ్మలు చేస్తారు. పూలు, పసుపు, కుంకుమలతో అలంకరిస్తారు. గ్రామాల్లో ఆవులు, గేదెలు ఉంటాయి కాబట్టి పేడకు కొదవ ఉండదు. సిటీలో పేడరంగు లాంటి పౌడర్‌తో కల్లాపి చల్లి రంగవల్లులు వేశారు. సంక్రాంతి శుభాకాంక్షల అందులో మెరిశాయి. పిల్లలకు భోగిపండ్లు పోస్తూ సంబరాలు చేసుకున్నారు. పలు పాఠశాలలు, కళాశాలల నిర్వాహకులు వేడుకల ఏర్పాటు చేసారు. వేషధారణలు, ముత్యాల ముగ్గుల పోటీలు పెడుతున్నారు. సంప్రదాయ పిండివంటలను రుచి చూపుతున్నారు. తెల్లవారుజామునే.. భోగిమంటలు వేసి.. కొత్త సరదాలను ఆస్వాదించారు. ఇక సంప్రదాయ పిండివంటలు చేసి అమ్మే షాపులు కిటకిటలాడాయి. చేతి వంటలను చెంతకు చేర్చే ఎన్నో షాపులు నగరవ్యాప్తంగా అందుబాటులోకి వచ్చాయి. పండుగ సందర్భంగా నగరంలోని కొన్ని హోటళ్ల నిర్వాహకులు సంక్రాంతి ప్రత్యేక ఆహారోత్సవాలు నిర్వహిస్తున్నారు. పులిహోర, నాటుకోడికూర, పప్పుచారు, అరిసెలు, బందరు లడ్డు, బూందీ లడ్డు, పెరుగు ఆవడలను అందిస్తున్నారు. ఆహ్లాదకర వాతావరణంలో కుటుంబ సభ్యులతో కలిసి విందు ఆరగించేందుకు రమ్మంటూ ఆహ్వానిస్తున్నారు. అరిసెలు, బొబ్బట్లు, కజ్జికాయలు, జంతికలు, గవ్వలు, చెక్కలు, సున్నుండలు, పూతరేకులను ప్రత్యేక ఆఫర్లతో అందిస్తున్నారు.వ్యాపార కార్యకలాపాల్లో మునిగి తేలుతున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పొంగల్ ఉత్సవాల్లో పాల్గొన్నారు. చెన్నైలోని తన ఇంట్లో కుటుంబ సభ్యులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. సంప్రదాయబద్ధంగా పాయసం వండి.. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పండుగ సందర్భంగా అందరితో కాసేపు సరదాగా గడిపారు. సంక్రాంతి పండుగ మన సంప్రదాయానికి ప్రతిబింబిస్తుందన్నారు తమిళిసై. ప్రజలందరికీ పొంగల్ అభినందనలు తెలిపారు. తెలువారందరి ముఖ్యమైన పండుగల్లో సంక్రాంతి ఒకటి. ఈ సంక్రాంతి పండుగ వచ్చిందంటే చాలు ఎక్కడెక్కడో ఉద్యోగ, వ్యాపార నిమిత్తం వెళ్లిన వారందరూ ఇంటికి చేరుకొని బంధుమిత్రులతో ఆనందంగా గడుపుతారు. అయితే భోగి, మకర సంక్రాంతి, కనుమగా ఇలా మూడు రోజులు పండుగను అత్యంత వైభవోపేతంగా తెలుగువారందరూ జరుపుకుంటారు. అయితే నేడు భోగి పండుగను పురస్కరించుకొని తెలుగు రాష్టాల్లో వేకువజామునే భోగి మంటలు వేశారు. దీంతో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో పండుగ శోభను సంతరించుకుంది. వీధుల్లో రంగవల్లులు, గంగిరెద్దుల విన్యాసాలు, భోగి మంటల దగ్గర పిల్లలు, పెద్దల కేరింతలు వేస్తూ ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటున్నారు. భోగి మంటల వద్ద చిన్నారులు కోలాటలతో ఆడిపాడారు. హరిదాసుల కీర్తనలతో సందడి వాతావరణం నెలకొంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు భోగి పండగను ఘనంగా జరుపుకుంటున్నారు. తెల్లవారుజాము నుంచే భోగి మంటలతో ఇళ్ల ముందు విభిన్న రంగులతో రంగవల్లులు వేస్తూ చిన్నా పెద్దా సందడి చేశారు. భోగి పండుగతో భోగభాగ్యాలు కలగాలని... ఏడాది అంతా సుఖశాంతులతో ఉండాలని కోరుతూ భోగిమంటలు వేశారు. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి రమ్య గ్రౌండ్స్‌లో 20 అడుగుల ఎత్తు భోగిమంటలు వేసి సంబరపడ్డారు. నాచారం భవాని నగర్‌లో తెల్లవారుజాము నుంచే ఇంటి ముందు ఆడపడుచులు ముగ్గులు వేసుకొని భోగి సంబరాలు చే న ు క ు న్నా ర ు . చి ర ు జ ల్లు ల మధ్యేనిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లిలో వేకువజాము నుంచే భోగి మంటల సందడి మొదలైంది. ఇంటి ముంగిట రంగవల్లులు పెట్టి... భోగిమంటల మధ్య పెద్దలు, చిన్నారులు నృత్యాలు చేస్తూ ఆనందోత్సాహాలతో గడిపారు. ఖమ్మంలో చిరుజల్లుల మధ్యే భోగి వేడుకలు నిర్వహించారు.డూడూ బసవన్నల సందడిపెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలో భోగి వేడుకలు వైభవంగా జరిగాయి. గాంధీ నగర్‌లో నిర్వహించిన ఈ వేడుకల్లో గంగిరెద్దుల విన్యాలు, హరిదాసుల నృత్యాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. నల్గొండ జిల్లా వ్యాప్తంగా సంక్రాంతి పండుగ సంబరాలు ఘనంగా జరుగుతున్నాయి. తెల్లవారుజామునే లేచి వాకిట్లో రంగు, రంగుల ముగ్గులు వేసి.. ఆవు పేడతో గొబ్బెమ్మలను వాకిట్లో పేర్చి.. భోగి వేడుకలు చేసుకున్నారు. హనుమకొండ జిల్లాలోనూ వేకువ జామున నుంచే మహిళలు ఇంటి ముందు అలికి ముగ్గులు వేశారు. మంచును సైతం లెక్క చేయకుండా మహిళలు పోటీ పడి ముగ్గులు వేశారు.బొమ్మల కొలువుభోగిపండుగ రోజునే సాయంత్రం పిల్లలకు భోగి పండ్లు పోయడం ఆనవాయితీ. దీంతో పిల్లలకుండే దిష్టి దోషాలు తొలగిపోతాయని విశ్వసిస్తారు. భోగినాటి సందడిలో బొమ్మల కొలువు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. ఎప్పట్నుంచో ఇంట్లో ఉన్న బొమ్మలను పోగేసి బొమ్మల కొలువు నిర్వహిస్తారు.

# తమిళనాట జల్లికట్టు సంబరాలు ఆరంభం
## గ్రామాల్లో సంక్రాంతి సంబరాల్లో ప్రజలు

చెన్నై,జనవరి14: పొంగల్ సందర్భంగా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే జల్లికట్టు క్రీడా పోటీలు రాష్ట్రంలో ముందుగా పుదుకోట జిల్లాలో ప్రారంభమయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం విధించిన నిబంధనల మేరకు పశుసంవర్థక



శాఖ వైద్యులు కరోనా పరీక్షలు నిర్వహించిన 300 పోట్ల గిత్తలు, రెండు టీకాలు వేసుకున్న 700 మంది యువకులను ఈ పోటీలకు అనుమతించారు. జిల్లాలోని గంధర్వకోట సమీపంలో వున్న తచ్చాంకుర్చి గ్రామంలో ఉదయం రాష్ట్ర మంత్రులు రఘుపతి, మెయ్యనాధన్, జిల్లా కలెక్టర్ కవితా రాము తదితరులు జల్లికట్టును లాంఛనంగా ప్రారంభించారు. పొంగల్ రోజుల్లో జల్లికట్టు నిర్వహించేందుకు మదురై, పుదుకోట తదితర జిల్లాల్లో ఏర్పాట్లు చురుకుగా సాగాయి. మరోవైపు సొంతూళ్లలో భోగి, మకరసంక్రాంతి, పశువుల పండుగలను కుటుంబంతో కలిసి జరుపుకునేందుకు భారీగా జనం తరలివెళ్లారు. రాష్ట్ర వ్యాప్తంగా సంక్రాంతి పండుగను ఉత్సాహంగా, సంప్రదాయబద్ధంగా నిర్వహించుకునేందుకు అన్న దాతలు సిద్ధమవుతున్నారు.సంక్రాంతికి రాజధాని నగరం చెన్నై సహా రాష్ట్రంలోని అన్ని జిల్లాలు ముస్తాబయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పొంగల్ కానుకల పంపిణీతో ప్రజల్లో ఆనందాన్ని నింపగా, మరో వైపు ప్రజలు కూడా పొంగల్ షాపింగ్‌లో బిజీ అయిపోయారు. పండుగ సెలవులు రావడంతో టి.నగర్, పురుషవాక్కం తిదితర వాణిజ్యకేంద్రాలు కొనుగోలుదారులతో కిక్కిరిసి కనిపిస్తున్నాయి. ఇక పండుగకు అవసరమైన చెరకుగడలు, పసుపుకొమ్ములు, పొంగళ్లు పొంగిం చేందుకు తయారు చేసిన మట్టిపాత్రల విక్రయాలు ఊపందుకున్నాయి. సంక్రాంతి సందర్భంగా ప్రకృతికి కృతజ్ఞతలు తెలిపేలా కొత్త కుండల్లో పచ్చిబియ్యం, బెల్లం, జీడిపప్పు తదితరాలతో పొంగల్ వండి తమ ఇష్టదేవతకుల నైవేద్యంగా సమర్పించనున్నారు. కోయంబేడు మార్కెట్లో పొంగల్ సందర్భంగా చెరకు, పండ్లు, పూలు, ఇతర పదార్థాలు భారీగా దిగుమతయ్యాయి. అలాగే కోడంబాక్కం మెయిన్‌రోడ్డు సహా వివిధ ప్రాంతాల్లో వ్యాపారులు ప్రస్తుతం కుండలకు, బూడిద గుమ్మడికాయలకు రంగులద్దారు. రాష్ట్ర ప్రభుత్వం కరోనా వైరసను నివారించేందుకు పటిష్ట చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా 31వ తేదీ వరకు కరోనా నిబంధనలు అమలులో వున్నందున సంక్రాంతి, పశువుల పండుగ, కానుం పొంగల్ రోజుల్లో ప్రజలు మెరీనాతీరానికి వెళ్లి ఉల్లాసంగా గడపడంపై ప్రభుత్వం ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. ఎంజీఆర్ సమాధి మొదలుకొని లైట్‌హౌస్ వరకు పోలీసులు వాచ్‌టవర్లు ఏర్పాటు చేసి పహారా కాస్తున్నారు. మెరీనాబీచ్‌కు వెళ్లే అన్ని దారులను మూసివేశారు. ఇదిలావుంటే కేరళలో తమిళులు అధికంగా నివసించే ఆరు జిల్లాల్లో శనివారం సంక్రాంతి సెలవు ప్రకటించాలని రాష్ట్ర ముఖ్య మంత్రి ఎంకే స్టాలిన్ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరాయ్ విజయన్‌కు లేఖ రాశారు. దీనిపై కేరళ ముఖ్యమంత్రి పినరాయ్ విజయన్ వెంటనే స్పందించి ఆరు జిల్లాల్లో సంక్రాంతికి స్థానిక సెలవు ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కేరళలో ఆ ఆరు జిల్లాలకు ఈ నెల 15న సంక్రాంతి సెలవని ఆ రాష్ట్ర పండుగ సెలవుల జాబితాలో ప్రకటించారు. అయితే వాస్తవానికి తమిళులంతా శనివారమే సంక్రాంతి జరుపుకుంటున్నారు. ఈ అంశాన్ని కేరళ ముఖ్యమంత్రి దృష్టికి స్టాలిన్ తీసుకెళ్ళారు. దీంతో స్టాలిన్ వినతిని పరిశీలించిన కేరళ ముఖ్యమంత్రి తమిళులు అధికంగా నివసించే ఆ ఆరు జిల్లాల్లో శనివారం స్థానిక సెలవుగా ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

తొలిరోజే ఆటలో అపశృతి ఈ క్రమంలో 14 మంది తీవ్రంగా గాయపడ్డారు. అందులో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది. మధురై అవనియాపురంలో జల్లికట్టు ప్రారంభమైంది. ఈ పోటీల్లో 100 ఎద్దులు, 300కి పైగా యువకులు పాల్గొన్నారు. తమిళనాడు సర్కార్ జల్లికట్టు పోటీల్లో పాల్గోనేందుకు కేవలం 300 మందికి మాత్రమే అనుమతి ఉంటుందని, పోటీలను చూసేందుకు 150 మంది ప్రేక్షకులు లేదా 50 శాతం సిట్టింగ్ సామర్థ్యానికి మించకుడాదని సూచించింది. పోటీలకు ప్రారంభానికి 48 గంటల ముందు కొవిడ్ నెగిటివ్ సర్టిఫికెట్ ఉంటేనే తీసుకోవాలిని ఆదేశాలు జారి చేసింది. కాని అక్కడ అలాంటి పరిస్థితి కనిపించడంలేదు. ప్రస్తుతం కరోనా కేసుల విలయం తమిళనాడులో కొనసాగుతోంది. కాని, ఎవరికి కూడా మాస్కులు మాస్కులు లేవు.. భౌతిక దూరం లేదు..! వందల్లోనే ప్రేక్షకులను అనుమతించాలంటూ రూల్ పెట్టారు.. అయితే ప్రేక్షకులు మాత్రం వేలాల్లో వచ్చారు. ఇంతలోనే జల్లికట్టుతో నిబంధనలకు బ్రేక్ పడినట్లయింది.

**మకరసంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని**

న్యూఢిల్లీ,జనవరి14: మకర సంక్రాంతి, మాగ్ బిహు, ఉత్తరాయన్, పొంగల్, భోగీని పురస్కరించుకుని దేశ పౌరులకు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగలు భారతదేశ శక్తిమంతమైన సాంస్కృతిక వైవిధ్యాన్ని సూచిస్తాయని మోదీ పేర్కొన్నారు. మకర సంక్రాంతి, మాగ్ బిహు, ఉత్తరాయన్, పొంగల్, భోగి సందర్భంగా మీ అందరికీ శుభాకాంక్షలు. ప్రకృతి ఆరాధనతో ముడిపడి ఉన్న ఈ పండుగలు ప్రతి ఒక్కరి జీవితంలో సుఖ సంతోషాలు, ఆరోగ్యం, ఆనందాన్ని తీసుకురావాలని ప్రార్థిస్తున్నాను' అని ట్విట్టర్‌లో పేర్కొన్నారు.

'సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని ఆకాంక్షిం చారు. భోగి పండుగ సందర్భంగా సకల జనులకు ఆ భగవంతుడు భోగభాగ్యాలు, సుఖసంతోషాలు కలిగించాలని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చెన్నై కోట్టూర్ పురంలోని స్వగృహం వద్ద వెంకయ్యనాయుడు దంపతులు భోగిమంటలు వేశారు. ప్రతి ఒక్కరూ సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలన్నారు. 'దేశ ప్రజలకు భోగి శుభాకాంక్షలు. ప్రతికూల ఆలోచనలు వదిలి, సానుకూల దృక్పథాన్ని పెంపొందించుకోవాలనే సందేశాన్నిచ్చే ఈ పండుగ ప్రజలందరి జీవితాల్లోకి నూతన కాంతులను తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నానని పేర్కొన్నారు.



## నాట్య మయూరి 'ధనశ్రీ'కి అభినందనల వెల్లువ

**భీమదేవరపల్లి జనవరి 14 (ప్రజామంటలు):** మండలంలోని ములుకనూర్ గ్రామానికి చెందిన ధనశ్రీ ఇటీవల హైదరాబాద్ మరియు తిరుపతిలో నిర్వహించిన కూచిపూడి మరియు భరతనాట్యంలో అద్భుత ప్రతిభ ప్రదర్శించిన సందర్భంగా ధనశ్రీని అఖిల భారత విశ్వ విద్యాలయాల జాతీయ ఉపాధ్యక్షులు డా. పుల్ల శ్రీనివాస్, రవి ఎలక్ట్రానిక్స్ షోరూం యజమాని సాయి రవి, శ్రావణ్, కేయూ రజక విద్యార్థి సంఘం ఇంచార్జ్ కోరపల్లి రాజేష్ కుమార్, ప్రశాంత్ శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## హిమ్మత్ రావుపేట్‌లో ముగ్గుల పోటీలు

**కొడిమ్యాల రూరల్ జనవరి 14 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండలం లోని హిమ్మత్ రావు పేట్ గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పాల ఉత్పత్తిదారుల




సహకార సంఘం తరుపున గ్రామపంచాయతీ ఆవరణలో ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతులను హిమ్మత్ రావు పేట్ సర్పంచ్ పునుగోటి కృష్ణారావు అందించారు. ఈ కార్యక్రమంలో ఆరే నర్సయ్య, బి. సాగర్, ఆంజనేయులు పలువురు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



కొడిమ్యాల టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఐత గణేష్ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన సింగిల్విండో కొడిమ్యాల ఛైర్మెన్ మేనేని రాజనర్సింగరావు, వైస్ ఎంపిపి పర్లపెల్లి ప్రసాద్, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు నెరేళ్ల మహేష్, మీడియా సెల్ అధ్యక్షులు గుండు రాజ్ కుమార్, నాగరాజ్ గౌడ్, తదితరులు

## సంక్రాంతి పండగ, గాలిపటాల పంపిణీ

**కొడిమ్యాల రూరల్ జనవరి 14 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కొడిమ్యాల్ మండల పూడూరు మరియు అప్పారావుపేట గ్రామాల్లో స్వర్గీయ శ్రీ అనుమాండ్ల రాఘవ రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు అజయ్ రెడ్డి సంక్రాంతి పండుగ సందర్భంగా పిల్లలకు, యువకులకు సుమారు 500 గాలిపటాలు ఇవ్వడం జరుగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ప్యాక్స్ చైర్మన్ బండ రవీందర్ రెడ్డి, సర్పంచ్ గరిగంటి మల్లేశం, బండ



లింగారెడ్డి, రవి, రాజు, లింగా గౌడ్, గాదె మల్లేశం, ఈదురీ అబ్రహం, శ్రీనివాస్ రెడ్డి, అజయ్ రెడ్డి, విజేందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, గౌడ అజయ్, మోతె మల్లారెడ్డి, సతీష్ రెడ్డి, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కొత్తకొండ జాతరలో ఏకేవీఆర్ కాలేజ్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలు

**భీమదేవరపల్లి జనవరి 14 (ప్రజామంటలు):** కొత్తకొండ జాతరలో ఏకేవీఆర్ డిగ్రీ కాలేజ్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలు ప్రారంబించినట్టు ప్రోగ్రాం ఆఫీసర్స్ భూపతి



శ్రీకాంత్, శ్రీధర్ల కుమారస్వామి తెలిపారు. కళాశాలకు చెందిన సుమారు 50 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు శుక్రవారం నుంచి జాతరలోని క్యూ లైన్, గుడి లోపల వివిధ ప్రాంతాల్లో సేవలు అందిస్తున్నారు. భక్తులకు సహాయకులుగా పని చేస్తారని తెలిపారు. ఏకేవీఆర్ డిగ్రీ కాలేజ్ ఎన్ఎస్ఎస్ టీం గత కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నట్టు శ్రీకాంత్ తెలిపారు.





## కొత్తకొండ బ్రహ్మోత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు

### ఘనంగా భోగిపండుగ వేడుకలు

### కుమ్మరి బోనంతో వేడుకలు ప్రారంభం

**భీమదేవరపల్లి జనవరి 14 (ప్రజామంటలు):** ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి సమేత వీర భద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో శుక్రవారం భోగిపండుగ రోజున వీరభద్రుణ్ణి దర్శించుకు నేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం వీరభద్రునికి కోరమీసాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో అధికార యంత్రాంగం కరోనా నిబంధనలు పాటిస్తూ భక్తులను అప్రమత్తం చేశారు.

**భారీ బందోబస్తు:**
కాజీపేట ఏసీపీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎల్కతుర్తి సిఐ శ్రీనివాస్, ములుకనూర్, వంగర ఎస్సైలు సురేష్, నవితలు నిరంతర పర్యవేక్షణ ఏర్పాటు చేశారు.

**ఆనవాయితీగా కుమ్మరి బోనం:**
హన్మకొండ జిల్లా కడిపికొండకు చెందిన కుమ్మరి వంశస్థులు ఆనవాయితీ ప్రకారం బోగి పండుగ రోజున కుమ్మరి బోనం చేశారు. భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. కుమ్మరి వంశస్థులు స్వామివారికి నైవేద్యం సమర్పించారు.

**మహిమాన్వితంగా మహా లింగార్చన:**
ఆలయ యాగశాలలో మహాలింగార్చన పూజలు జరిగాయి. 365 దీపాలతో వేద మంత్రోచ్చారణల మధ్య అయ్యగార్లు తాటికొండ వినయ శర్మ పూజలు ప్రారంభించారు.

**బ్రహ్మోత్సవాల స్పెషల్ ఆఫీసర్ గా వీరస్వామి:**
జాతర ప్రత్యేకాధికారిగా దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ వీరస్వామిని నియామకం చేస్తూ



ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు జాతరలో భక్తుల సౌఖర్యార్ధం చేసిన ఏర్పాట్లను వీరస్వామి ఈఓ వెంకన్న, ఆలయ చైర్మన్ మాడిశెట్టి కుమారస్వామిలతో పర్యవేక్షిస్తున్నారు.

**టీం జేఎస్సార్ సేవలు:**
బ్రహ్మోత్సవాలలో టీం జేఎస్సార్ సభ్యులు మైకు ద్వారా అనునిత్యం మాస్కులు ధరించాలని, భౌతిక దూరం పాటించాలని భక్తులను అప్రమత్తం చేశారు.

**ఈటెల ప్రత్యేక పూజలు:**
శుక్రవారం మాజీమంత్రి హుజురాబాద్ శాసన సభ్యులు ఈటెల రాజేందర్‌కు వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

## ఘనంగా ఎమ్మెస్సార్ జయంతి వేడుకలు

**కరీంనగర్ జనవరి 14 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ మంత్రి, రాజకీయ కురువృద్ధుడు సత్యనారాయణ రావు జయంతి వేడుకలు ఘనంగా జరిపారు. మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కవ్వం పల్లి సత్య నారాయణ, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి అర్పిస్తూ, వారు ఈ జిల్లాకు చేసిన, తెలంగాణ ప్రాంత ఏర్పాటు కోసం పోరాడినటువంటి, అంశాలను ఈ సందర్భంగా యువత గుర్తు చేసుకోవాలని ఈ సందర్భంగా మనవి చేస్తూ, జిల్లా అధికార యంత్రాంగాన్ని, మున్సిపల్ పాలకవర్గాన్ని, కరీంనగర్ పట్టణంలో ఎక్కడైనా ఎమ్మెస్సార్ విగ్రహం ఏర్పాటు చేయుట కొరకు స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో




ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఎం. సత్యనారాయణ రావు తెలంగాణ ఉద్యమకారుడిగా, పార్లమెంటు సభ్యుడుగా, రాష్ట్ర మంత్రిగా, ఆర్టీసీ చైర్మన్‌గా ఏఐసిసి ప్రధాన కార్యదర్శి, పిసిసి అధ్యక్షుడిగా అనేకమైన పదవులు చేపట్టి జిల్లా అభివృద్ధిలో, రాష్ట్ర అభివృద్ధిలో తనకంటూ ఒక ముద్రవేసుకుని, ముక్కు సూటిగా మాట్లాడే తత్వం ఉన్నటువంటి సత్యనారాయణ రావు జయంతి సందర్భంగా నేడు వారికి ఘనంగా నివాళులు నాయకులు, వెన్న రాజమల్లయ్య, మడుపు మోహన్, వైద్యుల అంజన్ కుమార్, పులి అంజనేయులు గౌడ్, కర్ర సత్య ప్రసన్న రెడ్డి, శ్రావణ్ నాయక్, పత్తి కృష్ణారెడ్డి, గుండాటి శ్రీనివాసరెడ్డి, లింగంపల్లి బాబు, మామిడి సత్యనారాయణ రెడ్డి, కుర్ర పోచయ్య, బొబ్బిలి విక్టర్, మల్యాల సుజిత్ కుమార్, ఎండి చాంద్, కల్వల రామచందర్, మేకల నరసయ్య, రోళ్ల సతీష్, పోరండ్ల రమేష్, దీకొండ శేఖర్, ఆమీరు, జీడి రమేష్, సానాది వెంకటేష్, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రంగనాయక గోదాదేవి కళ్యాణ మహోత్సవం వేడుకల

**చిగురుమామిడి జనవరి 14 (ప్రజామంటలు):** మండలంలోని ఇందుర్తి హరిహర క్షేత్రం సుందరగిరి గ్రామంలో



సుప్రసిద్ధ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్లవ నామ సంవత్సరం శుక్రవారం రోజున శ్రీ రంగనాయక గోదాదేవి కళ్యాణం అంగరంగ వైభవంగా వేద పండితులు గుజ రాజన్న శర్మ కిరణ్ శర్మ శేషం నరసింహా చారి ఆధ్వర్యంలో జరిగింది. రంగనాయక గోదాదేవి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఆలయ చైర్మన్ కొడకండ్ల కృష్ణమూర్తి తాళ్ళపెల్లి సంపత్ గౌడ్. మాట్లాడుతూ.... కరోనా ఓమిక్రాన్ దృష్ట్యా కోవిడ్ నిబంధనలు పాటిస్తూ రంగనాయక గోదాదేవి కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరిగింది. ప్రజలందరూ కరోనా మహమ్మారి నుండి క్షేమంగా బయట పడాలని, అలాగే అందరికీ భోగి, మకర సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం ఇందుర్తి లో అన్నదాన కార్యక్రమం సింగిల్విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, వేణశెట్టి కిషన్ ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అందే స్వరూప స్వామి లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాదే రఘునాథరెడ్డి ,కాంతాల శ్రీనివాస్ రెడ్డి, పుల్లూరి రాజు, కొడకండ్ల సాంబమూర్తి, డాక్టర్ రాజేందర్, చిన్నస్వామి, చింతపూల ఆంజనేయులు, విజయ్ కుమార్, అన్నడి మల్లికార్జున రెడ్డి, రమణారెడ్డి, పుల్లూరి శీను, సోన్నాయిల భరత్, వేణశెట్టి వినేష్, దినేష్ ,గట్టు ఎల్లయ్య , కుట్ల శ్రీను, శేఖర్, కూన అనిల్, సుందరగిరి లో ఎంపీటీసీ సభ్యులు మెడబోయిన తిరుపతి, ఆలయ ధర్మకర్తలు వంతడుపుల దిలిప్ కుమార్, పెసరి రాజాకృష్ణ, శ్రీ రామోజు రాజ్ కుమార్, నాంపెల్లి కొమురయ్య, పతెం వీరాస్వామి, ఎనగందుల అశోక్, జూనియర్ అసిస్టెంట్ బూట్ల కవిత, అర్చకులు శేషం సుధీర్ కుమార్ ఆచార్యులు, శేషం నవీన్ కుమార్ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సంఘ నాయకునికి మున్సిపల్ సిబ్బంది నివాళి

**కోరుట్ల టౌన్ జనవరి 14 (ప్రజామంటలు):** కామ్రేడ్ మార్గం రాజలింగం మృతి కార్మిక వర్గానికి తీరనిలోటని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఏసురత్నం అన్నారు. శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ ఆవరణలో కోరుట్ల మెట్పల్లి జగిత్యాల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాజలింగం చిత్రపటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటిస్తూ నివాళుర్పించారు. కార్మిక నేతలు మాట్లాడుతూ.... పేద మధ్యతరగతి కుటుంబంలో పుట్టి



పెరిగిన రాజలింగం కమ్యూనిస్టు పార్టీలో చేరి ప్రజల సమస్యల సాధన కోసం నిరంతరం భూ పోరాటాలు చేశారన్నారు. పేద రైతు కూలీలకు నిరుపేదలకు ఇల్లు కావాలని ఉద్యమాలు చేపట్టారని అన్నారు. వ్యవసాయ వృత్తి గా చేస్తూ రైతుల సమస్యలపై ఐక్య పరిచి జిల్లా కేంద్రాలలో పట్టణాల్లో అనేక ఐక్య ఉద్యమాలు చేసిన ఆయన ఘనతను వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి విశ్వనాథన్ ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు సుతారి రాములు, కార్యదర్శి ఎండి ముఖం ఉస్మాన్, మున్సిపల్ కార్మికులు గంగారాం, సాయిలు, అశోక్, రమేష్, రాజవ్వ, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



## సంక్రాంతి పండుగ సందర్భంగా కబడ్డీ పోటీలు

**తరిగొప్పుల జనవరి14 (ప్రజామంటలు):** నర్సాపూర్ గ్రామాలో సంక్రాంతి పండుగ సందర్భంగా కబడ్డీ పొటిలను కీ. శే. లు గుంటి కనకయ్య, నిడిగొండ వెంకటయ్య గార్ల జ్ఞాపకర్ధం వారి కుమారులు గుంటి బంటి, నిడిగొండ ప్రభాకరు గారు కలిసి కబడ్డీ పొటిలను నిర్వహించినారు. ఈ కార్యక్రమంనికి ముఖ్య అతిథిగా సర్పంచ్ బెల్లం రాజు ద్వారా మొదటి బహుమతి గెలుపొందిన వారికి 2,000 రూపాయలు రెండో బహుమతి గెలుపొందిన వారికి 1,000 రూపాయలు బహుమతులుగా అందించారు. అదేవిధంగా సర్పంచ్ గారు మాట్లాడుతూ క్రీడలు శారీరకంగా మానసికంగా మంచివని చెప్పినారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బహుజన రాజ్యాధికార యాత్రను విజయవంతం చేయండి

### - బిఎస్పీ జిల్లా ఇంచార్జ్ చిర్ర శంకర్

**జగిత్యాల జనవరి 14 (ప్రజామంటలు):** బిఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి జన్మదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టే బహుజన రాజ్యాధికార యాత్రను విజయవంతం చేయాలని బిఎస్పీ జగిత్యాల జిల్లా ఇంచార్జ్ చిర్ర శంకర్




పిలుపునిచ్చారు. శుక్రవారం శంకర్ విలేకరులతో మాట్లాడుతూ బిఎస్పీ పార్టీ జాతీయ అధ్యక్షురాలు, యు.పి.మాజీ ముఖ్యమంత్రి మాయావతి పుట్టినరోజు ఈ నెల 15 ను పురస్కరించుకొని బహుజన రాజ్యాధికార యాత్ర కు బిఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ సారథ్యంలో పిలుపునిచ్చామన్నారు. 66 వ పుట్టిన రోజును పురస్కరించుకొని చేపట్టే యాత్రకు బిసి, ఎస్సి, ఎస్టీ, మైనారిటీ ప్రజలు తమ హక్కులను సాధించుకోవడానికి బిఎస్పీని అధికారంలోకి తెచ్చేందుకు కృషి చేయాలని చిర్ర శంకర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లంపల్లి సంపత్ కుమార్, నియోజకవర్గ అధ్యక్షులు బింగి నరేష్, మండల కన్వీనర్ పోనగంటి రెడ్డి, దోనకంటి శ్రీనివాస్, సంజీవ్ తోపాటు పలువురు ఉన్నారు.

## రైతుబంధు వారోత్సవాలు, ముగ్గుల పోటీలు, బహుమతులు

**తరిగొప్పుల జనవరి 14 (ప్రజామంటలు):** రైతు రైతుబంధు వారోత్సవాల సందర్భంగా మండల వ్యాప్తంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో భాగంగా పోటీలో పాల్గొని



గెలుపొందిన మహిళల కు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆదేశానుసారం వారికి ఎంపీపీ జొన్నగాని హరితసుదర్శన్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పింగళి జగన్మోహన్ రెడ్డి, బహుమతులను శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సీడ్స్ మాజీ డైరెక్టర్ అర్జుల సంపత్ రెడ్డి, రైతుబంధు కోఆర్డినేటర్ ముఖ్య జుంలాల్, సర్పంచులు అమ్మిశెట్టి వీరేందర్, ఎండబట్ల అంజమ్మ, వెంకటేష్, చెన్నూరు సంజీవ, జైపాల్ రెడ్డి, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## 17వ వార్డులో సంక్రాంతి క్రీడలు ప్రారంభించిన కౌన్సిలర్ జక్కుల అనిత వేణుమాధవ్

. . . జనగామ పట్టణంలోని స్థానిక 17 వ వార్డులో వార్డు కౌనిలర్ జక్కుల అనిత వేణుమాధవ్ ఆధ్వర్యంలో శ్రీ ఆంజనేయ యూత్ ప్రతి ఏటా నిర్వహించే క్రీడోత్సవాలను శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా అనిత



మాట్లాడుతూ.... గత 20 సంవత్సరాల నుండి వార్డు యువకులందరు సంక్రాంతి పండుగ సెలవుల సంధర్భంగా నాల్గు రోజులు అందరు కలిసి ఒకేచోట కల్సుకునేందుకు ఈ క్రీడోత్సవాలను ఏర్పాటు చేశారని అన్నారు. ప్రేమానురాగాలు ఐకమత్యానికి దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయ యూత్ గౌరవ అధ్యక్షులు కందుల రాజు, అధ్యక్షులు మాటూరి శ్రీను, పండుగ సాయి, నిమ్మ రాకేష్, పిట్టల సతీష్ , బెజాడి హరీష్, మార్క ప్రవీణ్, చిగురు నవీన్, విక్రమ్, రాకేష్, లక్కీ, సన్నీ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామలో మృతురాలు నుండి కళ్లు సేకరణ

**జనగామ జనవరి 14 (ప్రజామంటలు):** లయన్స్ క్లబ్ అఫ్ జనగామ డైమండ్స్, వాసవి క్లబ్ గాలక్సీ ఆద్వర్యములో స్థానిక గుండ్లగడ్డలో జనగామ వాసి వీరమల్ల జనమ్మ (72) అనే మృతురాలు నుండి కళ్లు సేకరించారు. అనారోగ్య కారణముగా జనమ్మ మృతి చెందగా మనమడ్లు వీరమల్ల కళ్యాణ్, భరత్ ల అంగీకారంతో కళ్ళు జతను సేకరించారు. హైదరాబాద్‌లోని ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ కు పంపారు. ఈ



కార్యక్రమములో లయన్స్ క్లబ్ అఫ్ జనగామ డైమండ్స్ అద్యక్షుడు గట్టు శ్రీనివాస్, కృష్ణ జీవన్ బజాజ్,వాసవి గెలాక్సీ అధ్యక్షుడు అధ్యక్షుడు గందే వేణు, కార్యదర్శి కాసాల సంతోష్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు పోకల లింగయ్య, వార్డ్ కౌన్సిలర్ బొట్ల శ్రీనివాస్, పరుషు సిద్దులు, ఆప్తమాలిస్ట్ డాక్టర్ నరేందర్, లగిశెట్టి శంకర్ లింగం, పోకల భిక్షపతి పాల్గొన్నారు.




## శ్రీ వేణు గోపాలస్వామి ఆలయంలో గోదా రంగనాథుల కళ్యాణ వేడుకలు

**జగిత్యాల జనవరి 14 (ప్రజామంటలు):** ధనుర్మాసంలో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో గోదా రంగనాథుల కళ్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించి నేత్రానంద భరితులయ్యారు. కరోనా నిబంధనలు పాటిస్తూ కార్య క్రమం కొనసాగించారు. ఈసందర్బంగా ఆలయాన్ని సర్వాంగ సుందరముగా అలంకరించారు. విచ్చేసిన భక్తులకు కళ్యాణ అక్షితలతో పాటు ప్రసాదం, మహాదాశీర్వచనం అంద జేశారు. స్వామి వారి ఉత్సవ మూర్తులను ప్రత్యేక వేదిక పై ఉంచి కళ్యాణ వేడుకలను కొనసాగించారు. స్థానిక ఛానల్ ల ద్వారా కళ్యాణ వేడుకలు ప్రత్యక్ష ప్రసారం ద్వారా భక్తులకు వీక్షింప చేశారు. వైదిక క్రతువులు శ్రీ రామాచార్య, నంబి వేణుగోపాలచార్య నంబి నర్సింహా చార్య, సత్యనారాయణ చార్య, విష్ణువర్ధన్ ఆచార్య నంబి పార్థ సారధి తదితరులు నిర్వహించగా విచ్చేసిన భక్తులకు కళ్యాణ అక్షితలు తీర్థప్రసాదాలు అందజేశారు.

## సంప్రదాయ రీతిలో భోగి వేడుకలు

**ధర్మపురి జనవరి 14 (ప్రజామంటలు):** చాంద్ర మానం పాటించే తెలుగువారు సౌర మానం ప్రకారం జరిపే పండుగ సంక్రాంతి. మూడు రోజుల పాటు జరుపుకునే సంక్రాం తి సంబరాలలో భాగమైన భోగి సందర్భాన్ని పురస్కరించు కుని ధర్మపురి క్షేత్రంలో సంప్రదాయా చరణాసక్తులు, స్థానికులు భోగి పీడ నివారణకై తెల్లవార గానే అభ్యం గన స్నానాలను



ఆచరించారు. చంటి పిల్లలకు తలంటు పోసి, భోగి పళ్ళు పోయడంతో దృష్టి పరిహారం చేయడం సనాతన సాంప్రదాయం కాగా, తమ తమ ఇళ్ళల్లో పిల్లలకు కొత్త బట్టలు కట్టి, కుర్చీలో కూర్చుండ చేసి, రేగు పళ్ళు, పైసలు, చెరు కు ముక్కలు, బోడికలు దిగువార బోశారు. ధనుర్మాసం నెల రోజులు ఆడపిల్లలు తయారు చేసిన గొబ్బి పిడకలతో భోగి మంటలు వేశారు. ప్రధానంగా క్షేత్రస్థ చంద్రశేఖర శివ పంచాయతన మందిర ప్రాంత వాసులు పిల్లా పాపలు, మహిళలు, నిర్వాహకులు కలిసి భోగి మంటల కార్యక్రమంలో పాల్గొన్నారు.



**తరిగొప్పులలో భోగి మంటలతో యూత్ మెంబర్స్**

## జిఓ 317ను రద్దు చేయాలి

**- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సందీప్ కుమార్**



**జనగామ జనవరి 14 (ప్రజామంటలు):** ఉద్యోగులను ఇబ్బందికి గురి చేస్తున్న జీఓ 317 ను రద్దు చేయాలని లేదంటే ఉద్యమం తప్పదని ఎస్ ఎఫ్ ఐ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు దండిగె సందీప్ కుమార్ అన్నారు. జనగామలో ఆయన మాట్లాడుతూ....టిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన 317 జీఓ పద్ధతి సరైంది కాదని, దీని వల్ల అనేక మంది ఉద్యోగ ఉపాధ్యాయులు ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. జీఓ నెంబర్ 317 ను రద్దు చేయాలని పోరాటం నిర్వహించిన వారిని అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి స్థానికత ఆధారంగానే బదిలీ చేస్తే బాగుంటుందని అన్నారు. ఉద్యోగులను పరస్పర ప్రాంతాలకు బదిలీ చేయడం వల్ల తమ కుటుంబంలో ఉండే విద్యార్థులకు నష్టం జరుగుతుందని, తమ చదువులను మధ్యలోనే ఆగిపోయాయని అన్నారు. స్థానికంగా ఉన్న జిల్లాలో ఎక్కడ, ఏ మూలకు వెళ్లినా పని చేయడానికి ఆసక్తి ఉంటుందని, ఇబ్బందులు ఉండవని సందీప్ కుమార్ అన్నారు.




**తరిగొప్పుల జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలకు రేకుల షెడ్డు వేసిచ్చిన 10 వ తరగతి 1999-2000 పూర్వ విద్యార్థులు**

## ప్రజ ఉద్యమాల వైపు నిలబడ్డ కలం గళం పెట్లోజు సోమేశ్వరాచారి

తెలంగాణ ఉద్యమం నుంచి జనగామ జిల్లా ఉద్యమం వరకు ప్రజా చైతన్యం కోసం పాటలు, కవిత్వం సృజిస్తూ స్వయంగా గానం చేస్తున్న జనగామ జిల్లాకు చెందిన యువ సాహిత్య కెరటం, కవి హృదయం సాహిత్య వేదిక వ్యవస్థాపకులు, మంచి వక్త పెట్లోజు సోమేశ్వరాచారి.

జనగామ జిల్లా దేవరుప్పుల మండలం తెలంగాణ చారిత్రిక అడ్డ కడవెండి సితారాంపురం



గ్రామంలో పెట్లోజు వెంకటాచారి ,అనసూయ దంపతులకు మూడవ సంతానంగా జన్మించారు. సాహిత్య రంగంలో విశిష్టమైన సేవలు అందిస్తూ అందరి అదరాబిమానాన్ని చురగొంటున్న యువ కవి సోమేశ్వరచారి. చిన్నతనం నుంచే విద్య,సాహిత్యంలో ఆసక్తిని ప్రదర్శిస్తూ జంతుశాస్త్రంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ ,ఎడ్యుకేషన్ లో బిఈడి పూర్తి చేశారు .16 సంవత్సరాలుగా జనగామలో ఉపన్యాసక వృత్తిలో ఎందరో విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దారు.

తండ్రి కీర్తిశేషులు పెట్లోజు వెంకటాచారి విశ్రాంత ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు కవి ,రచయిత, చిన్నాన్న కవి పెట్లోజు భాస్కరాచారి సాహిత్య వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని పాఠశాల,కళాశాల దశలో తన పాటలతో,మాటలతో ఆకట్టుకుంటున్నారు. ఉవ్వెత్తున ఎగిసిన తెలంగాణ ఉద్యమం ప్రజల అస్తిత్వం, సామాజిక అంశాలపై కవిత్వ రచనకు బాటలు వేసింది. తెలంగాణ కోసం వివిధ కళాశాలల్లో పాట, మాటలతో ఉపన్యసించి ఉర్రూతలు గిస్తున్నారు. 2011లో జనగామలో ఏర్పడ్డ జనగామ రచయితల సంఘం (జరసం) వ్యవస్థాపక సభ్యులుగా ఉన్నారు. కవిగా రాణించడంతో జరసం కవి మిత్రుల సాంగత్యం ఎంతో ఉపయోగపడింది.

జరసం కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. తెలంగాణ ఉద్యమంలో, విశేషించి జనగామ జిల్లా కోసం 5 పాటలు రాసి స్వయంగా క్యాసెట్లో పాడి గాయకుడిగా ప్రత్యేకతను చాటుకుని సాహిత్య క్షేత్రంలో సుస్థిర స్థానం స్వంతం చేసుకున్నారు. జనగామ జిల్లా ఉద్యమానికి రాసిన "రండి కదలి రండి జిల్లా పోరు జరుగుతుంది" పాట ఉద్యమ చౌరస్తాలో మారుమోగుతూ జవసత్వాలు నింపింది.

జరసం అధ్యక్ష బాధ్యతలు చేపట్టి ,ప్రజా పోరాటాల్లోను, అనేక ప్రజాహిత కార్యక్రమాలు నిర్వహిస్తూ జరసం జనపక్షం నిలపడంలో "జరసం సోమేశ్వర్" గా టైటిల్ నేటికి కొంత మంది అభిమానంతో పిలుస్తుంటారు. జనగామ జిల్లా జనగర్జన మహాసభకు ఎలక్ట్రానిక్ , ప్రింట్ మీడియా ఇంచార్జ్ గా బాధ్యతలు అంకురిత దీక్షతో నిర్వహించారు. జనగామ జిల్లా తెలుగు మహాసభల పాటను అప్పటి జనగామ జిల్లా తోలి కలెక్టర్ శ్రీమతి అల్లం రాజు శ్రీ దేవసెన ఆదేశాలమేరకు రచించి సీడీ తయారు చేశారు. ప్రపంచ తెలుగు మహాసభల జిల్లా స్థాయి కవిసమ్మేళనానికి సమన్వయ కర్తగా వ్యవహరించారు .జరసం జనగామలో నిర్వహించిన తోలి కథ వర్కు షాప్‌కి సారథ్యం వహించి చక్కగా నిర్వహించారు. స్థానిక ఏబివి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్ర ఉపన్యాసకుడిగా పనిచేస్తూ ఆ కళాశాల మ్యాగజిన్ "మందార మకరందాలు " విద్యార్థుల కవితల సంకలనానికి సహాయ సంపాద కులుగా వ్యవహరించారు. జి వై గిరి ఫౌండేషన్ జనగామ నుండి "జీవయుద్ధం" (కరోనా వైరస్ పై కవితలు, పాటల సంకలనం ) సంకలనానికి జి .కృష్ణ తో కలిసి సంపాదకవర్గంలో ఉన్నారు. వీరు రచించిన కవితలు,పాటలు వివిధ సాహిత్య సంస్థల కవిత సంకలనాల ముద్రణలో చోటు చేసుకున్నాయి. ఇతర కవిమిత్రుల కవిత సంకలనాలకు ముందు మాటలు రాయడం, విశ్లేషణనాత్మకంగా రాస్తారు. జనగామలో సాహిత్య కార్యక్రమాల నిర్వహణ, ప్రజాకవులను ముందుతరాలకు పరిచయం చేయడం, యువ కవులను ప్రోత్సహించి కళలు, సాహిత్యం, వికాసం అనే నినాదంతో నాన్న కీర్తిశేషులు పెట్లోజు వెంకటాచారి యాదిలో"కవి హృదయం సాహిత్య వేదిక "ను జనగామలో 2020 జూన్ లో స్థాపించించారు.ఆనతి కాలంలోనే ఈ సంస్థ ద్వారా అనేక సాహిత్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కొట్లాడి సాధించుకున్న జిల్లలో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల్లో చైతన్యానికి పాటుపడుతున్నారు. తన మాటను,పాటను ప్రత్యక్ష వేదికలపై, టీవి ఛానల్స్, యూట్యూబ్ ,ఫేస్బుక్ లాంటి సామాజిక మాధ్యమాల్లో చురుకుగా వినిపిస్తున్న యువ కవి, గాయకులు పెట్లోజు సోమేశ్వరాచారి మరింతగా ప్రజా సమస్యలపై తన కలాన్ని,గళాన్ని ఎక్కుపెట్టాలని అశిద్దాం.

**- గుడికందుల కృష్ణ**
**ప్రజామంటలు రిపోర్టర్**
**జనగామ**
**9440973305**

## రైతుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్రపోతోంది

**కథలాపూర్ జనవరి 14 (ప్రజామంటలు):** రైతు సమస్యలు పట్టించుకోకుండా ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోందని కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం మండలంలోని దూలూరు గ్రామంలో పలు పంట పొలాలను బిజెపి నాయకులతో



కలిసి సందర్శించారు. అకాల వర్షాలకు దెబ్బతిన్న మిరప,పసుపు పంటలను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.... మినప రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.రైతులకు కేంద్ర ప్రభుత్వ ఫసల్ బీమా పథకంలో రైతులను చేర్చితే ఇలాంటి చేర్పిస్తే విపత్కర పరిస్థితుల్లో రైతులకు బీమాయే రక్షణగా ఉండేదన్నారు.ఉచిత ఎరువులు ఇస్తామని, రుణమాఫీ చేస్తామని మాయ మాటలు చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి మర్చిపోవడం విడ్డురంగా ఉందన్నారు. రైతుల సంక్షేమ ప్రభుత్వం అని చెప్పుకునే ఈ టీఆరెఎస్ ప్రభుత్వం నిజంగా రైతులపై ప్రేమే ఉంటే ముత్యంపేట చెరుకు ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలని హితవు పలికారు.జూట మాటలతో రైతులను ఆగం చేస్తున్న ఇలాంటి రైతు వ్యతిరేక ప్రభుత్వం దేశంలోనే లేదని ఎద్దేవా చేశారు.తెలంగాణ ప్రభుత్వం వెంటనే రైతులను ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనలో చేర్చి రైతులకు న్యాయం చేయాలని లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు కంటే సత్యనారాయణ, ఎద్మల వినోద్ రెడ్డి, గాంధారి శ్రీనివాస్,బద్రి సత్యం, వెంకటేశ్వరరావు, మహేష్, రవీందర్ రెడ్డి, శీర్గం రాజారెడ్డి, గంగారెడ్డి, గంగాధర్, మీన్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

## ఓగులపూర్ రైతుల భూములు కోర్టు ద్వారా సాధించుకుందాం

**చిగురుమామిడి జనవరి 14 ( ప్రజా మంటలు):** తోటపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కోసం ప్రభుత్వం సేకరించిన ఓగులాపూర్ రైతుల భూములను కోర్టుల ద్వారా సాధించు నదామని అమెరికా నుండి వచ్చిన భూ నిర్వాసితుల్లో



ఒకరైన గ్రామ నివాసి కళ్లెం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఓగులాపూర్ భూ నిర్వాసితులతో శ్రీనివాస్ రెడ్డి సమావేశమైనారు. అనంతరం విలేకరులతో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.... అధికారంలో ఉన్న ఏ ప్రభుత్వం అయినా 1894 యాక్ట్ సెక్షన్ 11ఏ ప్రకారం పజాప్రయోజనాల కోసం రైతుల నుండి భూములు పూర్తిగా రెండు సంవత్సరాల్లో సేకరించాలని సేకరణ పూర్తి కాకపోతే ఆ భూ సేకరణ చెల్లదని గతంలో సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిందని దాన్ని ఆధారంగా చేసుకొని తెలంగాణ లాండ్ రెవిన్యూ యాక్ట్ 1317 ఫాసిల్ సెక్షన్ 54 ప్రకారం సేకరించిన భూములు కోర్టు ద్వారా సాధించుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని రైతులంతా ఒక్కతాటిపై ఉండాలని, 2013 లాండ్ యాక్ట్ ప్రకారం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వకుండా, రైతుల భూములు తిరిగి ఇవ్వకుండా 1894 యాక్ట్ ను సాకుగా చూపి తక్కువ ధరకు ప్రైవేట్ సంస్థలకు, వ్యక్తులకు భూములు అప్పగించాలనే కుట్ర జరుగుతుందని, రైతుల భూములను రెవెన్యూ శాఖ నుండి టీ.ఎస్.ఐ.ఐ.సికి బదలాయించడం దుర్మార్గమని టి.ఎస్.ఐ.ఐ.సి. అధికారులు గానీ,రెవెన్యూ అధికారులు గానీ ఓగులాపూర్ రైతుల భూముల వద్దకు వస్తే కోర్టులో కేసులు ఉన్నందున మా భూముల వద్దకు రావద్దని రైతులు అధికారులకు విజ్ఞప్తి చేయాలి తప్ప ఎలాంటి వాగ్వివాదానికి పోవద్దని కోర్టుల ద్వారానే రైతుల భూములు సాధించుకుందామని కోర్టు ఖర్చులు కూడా ఇవ్వలేని సన్నకారు, చిన్నకారు రైతుల ఖర్చులు కూడా నేను భరించనున్నట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## ఈ నెల 12 నుంచి 20 వరకు ముగ్గుల పోటీలు

### ముగ్గుల పోటీ పోస్టర్లు ఆవిష్కరించిన మేయర్ సునీల్ రావు

**కరీంనగర్ జనవరి 14 (ప్రజామంటలు):** సంక్రాంతిని పురస్కరించుకుని పీపీకే క్రియేటీవ్ మీడియా ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఆన్‌లైన్ ముగ్గుల పోటీలకు సంబంధించిన పోస్టర్లను మేయర్ యాదగిరి సునీల్‌రావు, టీఆర్ఎస్ నాయకులు ఆకుల నర్సయ్య పటేల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మాట్లాడుతూ పీపీకే క్రియేటీవ్ మీడియా ఆధ్వర్యంలో ఈ నెల 12 నుంచి 20 వరకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కరోనా దృష్ట్యా ఆన్‌లైన్ ద్వారా పోటీల నిర్వహణకు ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు. ఆసక్తి గల ఔత్సికులు వంద రూపాయలు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు. మహి ళలు వేసిన ముగ్గుతో సెల్ఫీతీసి 8125988381 నెంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపాలని సూచించారు. మొదటి ముగ్గురు విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు అందజేస్తామని ప్రకటించారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పులిపాక ప్రవీణ్‌కుమార్, నేదునూరి మహేష్, విద్యాసాగర్ పాల్గొన్నారు.






కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షునిగా మల్యాల సుజిత్ కుమార్ ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా అధ్యక్షులు డా. కవ్వంపెల్లి సత్యనారాయణ



భోగి పండుగ సందర్భంగా ఉయ్యాల శ్రీను ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్లో గాలిపటాలను పంపిణీ చేసిన నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, కార్పొరేటర్లు



కరీంనగర్ పట్టణ తెలంగాణ చౌక్‌లో తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమకారుడు, మాజీ మంత్రి ఎమ్ సత్యనారాయణ రావు జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన నగర మేయర్ యాదగిరి సునీల్ రావు. పాల్గొన్న డివిజన్ కార్పొరేటర్ వాల రమణ రావు, కార్పొరేటర్లు, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు



## ఈటెల చేతుల మీదుగా వృక్ష ప్రసాదం పంపిణీ

**భీమదేవరపల్లి జనవరి 14 (ప్రజామంటలు):** కొత్తకొండ వీరభద్రుని సన్నిధిలో బ్రహ్మోత్సవాలలో భాగంగా భోగి రోజు కీ.శే. జన్నపురెడ్డి తిరుపతిరెడ్డి జ్ఞాపకార్థం చేపట్టిన వృక్ష ప్రసాదాన్ని మాజీమంత్రి హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ప్రారంభించారు. ప్రతి సం. బ్రహ్మోత్సవాలలో భాగంగా గత 5 సం.ల నుండి వృక్ష ప్రసాదదాత జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి ఆనవాయితీగా పండ్ల మొక్కలు ఇస్తున్నారు. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ... చెట్టును మనిషి కాపాడితే, మనిషిని దేవుడు కాపాడుతాడనే ప్రకృతి ధర్మముతో ఈ కార్యక్రామాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, చాడ శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు మాచర్ల కుమార్ గౌడ్, బొల్లంపల్లి శ్యామ్, అంబీరు కవిత తదితర బీజేపీ శ్రేణులు, టీం జేఎస్సార్ సభ్యులు పాల్గొన్నారు.

## సందడి లేని సంక్రాంతి సంబరాలు..



సంక్రాంతి సంబరాలు
సందడిలేని వేడుకలు
తగ్గిన భోగి మంటలు
తాటాకుల చప్పుళ్లు
కరువైన గోబ్బెమ్మలు
గరికపోచలు
కొండపిండాకు కొమ్మలు
గంగిరెద్దుల విన్యాసాలు.
హరిదాసుల కీర్తనలు
మగువల ముగ్గుల పోటీలు
పిల్లలచే ఎగిరే పతంగులు
గతకాలపు జ్ఞాపకాలు..
వాట్సాప్ ఫేస్బుక్ లో పంపుకునే
సంక్షిప్త సందేశాలు
నేటితరం పండుగ సంబరాలు.
అవని పై వ్యాపించిన
కరోనా తో అతలాకుతలమైన జనం
ఆలయాల్లో సైతం అర్చనలు చేయ భయం.
కోనుగోలు మోసాలతో
ధాన్యం డబ్బులు చేతికందక
కొత్త పంట ఇచ్చే కాంతులు
రైతు కళ్ళలో కరువాయె ..
కొత్త ఉత్తర్వులను తెచ్చిన
ప్రభుత్వ విధానంతో చిందరవందరగా మారిన ఉపాధ్యాయులు ఉద్యోగస్తుల
మోము లో చిరునవ్వు లేదాయె
ఉద్యోగం లేక ఉపాధి దొరకక
నిర్వేదం నిరుత్సాహం తోనే
యువత నిస్తేజంగా మారసాగే
జీవితసత్యం నేర్పిన కరోనా
మూడో వేవ్ రూపంలో ముంచుకొస్తోందంటూ వస్తున్న వార్తల నేపధ్యంలో
బతుకు భయం
జీవితంలో ఆనందాన్ని హరించగా
సంబరాల సంక్రాంతి పండుగ
సందడి లేని వింత వేడుకగా సాగే.!!

**- చెరుకు మహేశ్వర శర్మ, రాయికల్ జగిత్యాల**



# వచ్చే ఏడాది సంక్రాంతికి శంకర్ - రామ్‌చరణ్ సినిమా..

స్టార్ దర్శకుడు శంకర్ - మెగా హీరో రామ్‌చరణ్‌ల కలయికలో వస్తున్నా సినిమా చిత్రీకరణ ఇప్పటికే రెండు షెడ్యూల్స్ పూర్తి చేసుకుందని తాజాగా నిర్మాత దిల్రాజు తెలిపారు. వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఆయన నిర్మాణంలో తెరకెక్కిన 'రౌడీ బాయ్స్' ఈ సంక్రాంతికి విడుదలవుతోంది. ఈ నేపథ్యంలో పలు విషయాలు తెలిపారు. ప్రస్తుతం నా బ్యానర్‌లో రూపొందుతోన్న 'థ్యాంక్ యూ', 'ఎఫ్3' చిత్రాలు తుది దశ చిత్రీకరణలో ఉన్నాయి. శంకర్ - రామ్‌చరణ్‌ల కలయికలో నిర్మి స్తున్న సినిమా.. ఇప్పటికే రెండు షెడ్యూల్స్ పూర్తి చేసుకుంది. దీన్ని వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం. హిందీలో 'జెర్సీ', 'హిట్' చిత్రాలు నిర్మించా. త్వరలో విడుదలవుతాయి. విజయ్, వంశీ పైడిపల్లి కలయికలో రూపొందనున్న చిత్రం త్వరలో పట్టాలెక్కుతుంది' అని దిల్ రాజు తెలిపారు.

### హరిహర వీరమల్లు' మూవీలో

# పవన్ రెండు పాత్రలు

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కొత్త సినిమా 'హరిహర వీరమల్లు' ఈ సంక్రాంతికే సందడి చేయాల్సింది. కానీ కరోనా, ఇతర కారణాల వల్ల ఈ సినిమా బాగా ఆలస్యమైంది. ఇప్పటికీ చిత్రీకరణ సగమే పూర్తయింది. వేసవి విడుదల చేసే ప్రయత్నాలో ఉండగా షూటింగ్ ఆలస్యంతో మరింత ఆలస్యమయ్యే అవకాశం వుంది. ఇక ఈ సినిమాలో నిధి అగర్వాల్



హీరోయిన్ గా నటిస్తున్న సంగతి తెలిసిందే.. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ బ్యూటీ 'హరిహర వీరమల్లు' ముచ్చట్ల గూర్చి తెలిపింది. 'హరిహర వీరమల్లు' కథ రెండు వేర్వేరు కాలాల్లో నడుస్తుందని ఆమె వెల్లడించింది. ప్రధానంగా దశాబ్దాల కిందటి నేపథ్యంలో కథ నడుస్తుందని.. అదే సినిమాకు హైలైట్ అని.. అలాగే వర్తమానంలోనూ కొంత కథ నడుస్తుందని ఆమె వెల్లడించింది. ఆమె ఇచ్చిన ఈ హింట్ పవన్ ఫ్యాన్స్ రకరకాలుగా సినిమాను ఊహించడం మొదలుపెట్టారు. ఇక పవన్ - రానా కలిసి నటించిన 'భీమ్లా నాయక్' సినిమా ఫిబ్రవరి 25న విడుదల కానున్న సంగతి తెలిసిందే.



### పరశురామ్ డైరెక్షన్‌లో

# నాగచైతన్య

అక్కినేని నాగార్జున, నాగచైతన్య కలిసి నటిస్తున్న 'బంగార్రాజు' సినిమా సంక్రాంతి కానుకగా విడుదలై థియేటర్లో సందడి చేస్తోంది. ఇక ప్రమోషన్స్ లో దూసుకుపోయిన ఈ చిత్రపై అంచనాలు ఏర్పడ్డాయి. పైగా 'సోగ్గాడే చిన్నినాయన' సినిమా కూడా హిట్ చిత్రంగా నిలవడంతో ఈ సినిమాపై అక్కినేని అభిమానులు కాన్ఫిడెంట్‌గా ఉన్నారు. ఇక చైతు తాజా ఇంటర్వ్యూలో తన తదుపరి సినిమాల గూర్చి కూడా ముచ్చటించారు. ఈ సినిమా తర్వాత చైతు, విక్రమ్ కుమార్ డైరెక్షన్‌లో 'థాంక్యూ' మూవీ షూటింగ్‌లో నాన్ స్టాప్‌గా పాల్గొననున్నాడు. ఇదే డైరెక్టర్‌తో త్వరలో ఓ వెబ్ సిరీస్ కూడా చేయబోతున్నాడు. అలాగే ఆమిర్ ఖాన్ 'లాల్‌సింగ్ చద్దా'లో కీలక పాత్రలో నటించాడు. ఇవి కాక పరశురామ్ డైరెక్షన్‌లోనూ ఓ మూవీకి సైలెంట్‌గా కమిటయ్యాడు. తాజా ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని తను చెప్పేవరకు ఎవరికీ తెలీదు. ప్రస్తుతం మహేష్ బాబుతో 'సర్కారువారి పాట' తీసే పనిలో ఉన్నాడు పరశురామ్. అది పూర్తయ్యాక చైతు సినిమా స్టార్టవుతుందట. ఈ సినిమాలో రష్మిక మందన్న హీరోయిన్ గా నటించే అవకాశం ఉందని తెలుస్తోంది.

# కార్తీ మాసీవ్ లుక్ అదిరింది

సుల్తాన్‌తో గత ఏడాది సూపర్ హిట్ చిత్రాన్ని తన ఖాతాలో వేసుకున్న కార్తి ప్రస్తుతం వరుస చిత్రాల్ని లైన్ లో పెట్టారు. సర్దార్ ఖైదీ 2.. మణిరత్నం డ్రీమ్ ప్రాజెక్ట్ పొన్నియిన్ సెల్వన్ చిత్రాల్లో నటిస్తున్నారు. వీటితో పాటు కార్తి మరో క్రేజీ ప్రాజెక్ట్‌ని లైన్‌లో పెట్టారు. అదే విరుమన్. ముత్తయ్య దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ ద్వారా ది గ్రేట్



డైరెక్టర్ శంకర్ ముద్దుల కూతురు అదితి శంకర్ హీరోయిన్‌గా తెరంగేట్రం చేస్తున్నారు. పక్కా గ్రామీణ నేపథ్యంలో సాగే మాస్ యాక్షన్ ఎంటర్ టైనర్‌గా రూపొందుతున్న ఈ మూవీని 2డీ ఎంటర్ టైన్మెంట్స్ బ్యానర్ పై హీరో సూర్య జ్యోతిక నిర్మిస్తున్నారు. సెప్టెంబర్ లో ఈ మూవీని లాంఛనంగా ప్రారంభించారు. అదితి శంకర్ నటిస్తున్న తొలి సినిమా కావడంతో ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అందుకు తగ్గట్టే ఓ సరికొత్త కథతో ఈ మూవీని దర్శకుడు ముత్తయ్య తెరకెక్కిస్తున్నారు. ఇందులో ఊర మాస్ పాత్రలో కార్తి కనిపించబోతున్నారు. పరుత్తి వీరన్ తరువాత అదే స్థాయి మాస్ పాత్రలో కార్తి కనిపించబోతున్నారు. పొంగల్ సందర్భంగా ఈ చిత్రంలోని కార్తి లుక్ కి సంబంధించిన పోస్టర్ ని హీరో కార్తి శుక్రవారం విడుదల చేశారు. మెరున్ కలర్ షర్ట్ లైట్ కలర్ లుంగీ.. చేతిలో బరిసె ధరించి చేతికి కడియంతో.. తోలు చెప్పులు ధరించి కార్తి కనిపిస్తున్న మాసీవ్ లుక్ అదరిపోయింది. ఈ మూవీకి సంబంధించి విశేషం ఏంటంటే 14 ఏళ్ల క్రితం పరుత్తివీరన్ చిత్రీకరణ కోసం మధురై వెళ్లిన కార్తి మళ్లీ ఇన్నేళ్లకు విరుమన్ మూవీ కోసం మధురై వెళ్లడం విశేషంగా చెబుతున్నారు.



# ఇంటెన్స్‌గా "రావణాసుర" కొత్త లుక్..

టాలీవుడ్ మాస్ మహారాజ్ రవితేజ హీరోగా ప్రస్తుతం పలు సాలిడ్ ప్రాజెక్ట్‌లు చేస్తున్న సంగతి తెలిసిందే. గత ఏడాది ఇదే సంక్రాంతి బరిలో తన "క్రాక్" సినిమాతో వచ్చి తన కెరీర్ లోనే భారీ హిట్ అండ్ సాలిడ్ కం బ్యాక్ అందుకున్న రవితేజ దాని తర్వాత వరుస సినిమాలు దేనికదే డిఫరెంట్ గా ఓకే చేసి మళ్ళీ సాలిడ్ ట్రీట్ ఇచ్చేందుకు రెడీ అయ్యాడు. మరి ఇదిలా ఉండగా ఈరోజు భోగి పర్వదినాన తన మరో సినిమా అధికారిక ఫస్ట్ లుక్ పోస్టర్ ని రిలీజ్ చెయ్యడమే కాకుండా రిలీజ్ డేట్ ని కూడా కన్ఫర్మ్ చేశారు. దర్శకుడు సుధీర్ వర్మతో ప్లాన్ చేసిన చిత్రం "రావణాసుర" ను ఈరోజు మెగాస్టార్ సారథ్యంలో గ్రాండ్‌గా లాంచ్ చెయ్యడంతో పాటుగా రవితేజ సరికొత్త ఇంటెన్స్ పోస్టర్ ని రిలీజ్ చేశారు. మరి దీనితో పాటుగా ఈ ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్ ని వచ్చే ఏడాది సెప్టెంబర్ 30న రిలీజ్ చేస్తున్నట్టు కన్ఫర్మ్ చేశారు. ఇక ఈ చిత్రంలో యంగ్ హీరో సుశాంత్ కూడా కీలక పాత్రలో నటిస్తుండగా రవితేజ మరియు అభిషేక్ పిక్చర్స్ వారు నిర్మాణం వహిస్తున్నారు.

### 15 మిలియన్ ఫాలోవర్స్‌తో

# అల్లు అర్జున్!

టాలీవుడ్ లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటుడు అల్లు అర్జున్. స్టైలిష్ స్టార్ నుండి ఐకాన్ స్టార్ గా ఎంతో క్రేజ్ సొంతం చేసుకున్న ఈ హీరో సోషల్ మీడియా లో విపరీతమైన ఫాలోయింగ్ ను కలిగి ఉన్నారు



అనడం లో ఎలాంటి సందేహం లేదు. ఇన్‌స్టాగ్రామ్ లో బన్నీ కి తాజాగా 15 మిలియన్ ఫాలోవర్స్ రావడం విశేషం. ఇప్పటి వరకు సౌత్ నుండి ఈ రేంజ్ ఫాలోయింగ్ సాధించిన హీరోలలో అల్లు అర్జున్ ఒకే ఒక్కడు అని చెప్పాలి. 15 మిలియన్ ఫాలోవర్స్ కి తాజాగా అల్లు అర్జున్ ఒక స్పెషల్ పోస్టర్ తో థాంక్స్ తెలిపారు. అంతేకాక అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం జరిగింది.

# నన్ను ఎవరు ముద్దు పెట్టడం లేదంటే ఎలా..? ఎమ్మెల్యేపై వర్మ సెటైర్లు

సినీ ఇండస్ట్రీ వర్సెస్ ఏపీ గవర్నమెంట్ మధ్య వివాదం రోజురోజుకూ ముదురుతున్నట్లు కనిపిస్తోంది. టికెట్ రేటు తగ్గింపు విషయమై దర్శక నిర్మాత రాంగోపాల్‌వర్మ ఇప్పటికే మంత్రులతో సమావేశమై సానుకూల వాతావరణానికి ప్రయత్నిస్తున్న వేళ.. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే నల్లపునేని ప్రసన్నకుమార్ సినీ ఇండస్ట్రీ మీద చేసిన కామెంట్స్ గొడవను మరింత పెంచేటట్టు చేసినట్లయింది. ఎమ్మెల్యే నల్లపునేని ప్రసన్న ఓ సమావేశంలో మాట్లాడుతూ సినిమా వాళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. 'సినిమావాళ్లు బలిసి కొట్టుకున్నారు.. ఆయన వెనుక చంద్రబాబు ఉన్నారని' వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు వైరల్ కావడంతో సినీ ఇండస్ట్రీ నుంచి పలువురు దర్శకులు నిర్మాతలు ఘాటుగా స్పందించారు. తాజాగా మరోసారి వర్మ ఆయన వ్యాఖ్యలపై సెటైర్లు వేశాడు. 'నేను అందమైన డ్రెస్ వేసుకున్నా..



నన్ను ఎవరూ చూడటం లేదని' అన్నట్లుగా ప్రసన్న కుమార్ రెడ్డి వ్యాఖ్యలు ఉన్నాయని ఆర్జీవీ సైటర్ వేశారు. మీరు ఎందుకు సినీ పరిశ్రమ నుంచి గుర్తింపు ఆశిస్తున్నారన్నారు. మీకు ప్రజలు ఓట్లు వేసి గెలిపించారు? వాళ్లకు మంచి సేవచేస్తే వచ్చే ఎన్నికల్లో మళ్లీ గెలుస్తారు? అది ఆలోచించాలి? గానీ నన్ను ఎవరు గుర్తించడం లేదు.. నన్ను ఎవరు ముద్దు పెట్టడం లేదంటే ఎలా అంటూ వర్మ తనదైన స్టైల్‌లో సైటర్ వేశారు.



## సంక్రాంతి కానుకగా స్పెషల్ పోస్టర్

దర్శకధీరుడు రాజమౌళి ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించిన 'ఆర్.ఆర్.ఆర్' సినిమా వరల్డ్ వైడ్‌గా 2022 జనవరి 7న రావాల్సి ఉండగా కరోనా కారణంగా మరోసారి వాయిదా పడిన సంగతి తెలిసిందే.. సంక్రాంతి కానుకగా ప్రేక్షకులకు సినిమాను అందించలేకపోయిన ఆర్ఆర్ఆర్ బృందం.. సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు చెబుతూ శుక్రవారం సరికొత్త పోస్టర్ ని రిలీజ్ చేసింది. ఇందులో ఎన్టీఆర్ ముస్లిం యువకుడి వేషధారణలో మెడ మీద కఱ్ఱ పట్టుకొని సందడి చేయగా 1920 నాటి డ్రెస్సింగ్ లో కనువిందు చేశారు. ఈ సందర్భంగా మేకర్స్ ట్వీట్ చేస్తూ త్వరలోనే థియేటర్లలో కలుస్తామని పేర్కొన్నారు. యంగ్ టైగర్ ఎన్టీఆర్ - మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కలిసి నటిస్తున్న ఈ భారీ మల్టీస్టారర్ కోసం యావత్ సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.







# పండగ పూట విషాదం...

## కోతుల బెదిరింపులతో మహిళ మరణం

**ధర్మపురి జనవరి 14 (ప్రజామంటలు):** ధర్మపురి క్షేత్రంలో పండగ వేళ విషాదం నెలకొంది. కోతుల బెదిరింపులతో శుక్రవారం ఉదయం సంక్రాంతి పండుగ నాడు బ్రాహ్మణ వాడలో ఒక మహిళ, ఇంటిపై నుండి క్రిందపడి మృతి చెందిన సంఘటన స్థానికులను తీవ్ర విషాదానికి గురిచేసింది. ధర్మపురికి చెందిన, పెండ్యాల అచ్యుత శర్మ మూడవ కూతురు, ప్రస్తుతం హైదరాబాద్ లో చిరెక్ ఇంటర్ నేషనల్ స్కూల్ లో తెలుగు ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న శ్రీమతి నారంభట్ల రాజేశ్వరి (54) తన సోదరుని ఇంటి నిర్మాణం కొద్ది రోజుల నుండి జరుగున్న క్రమంలో, శుక్రవారం ఉదయం ఇంటి నిర్మాణాన్ని చూడ డానికి రాజేశ్వరి పైకి వెళ్ళిన సమయంలో, హఠాత్తుగా కోతులు రాగా, కోతుల నుండి తప్పించు కోవడానికి కిందికి వేగంగా వచ్చే ప్రయత్నంలో ప్రమాద వశాత్తూ పైనుండి క్రింద పడింది. ఆ క్రమంలో ఆమె నడుముకు, కాళ్ళకు, చేతులకు, ఇతర శరీర భాగాలకు బలమైన రక్త గాయాలు కాగా, రాజేశ్వరి అక్కడి కక్కడే మృతి చెందింది. మృతురాలి సోదరుని ఫిర్యాదు మేరకు ధర్మపురి ఎస్ ఐ కిరణ్ కేసు నమోదు చేసుకొని, పంచనామా నిర్వహించి, పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని జగిత్యాల ఆసుపత్రికి తరలించి, దర్యాప్తు చేస్తున్నారు.






PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com